# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితిద్వారావెలువడుచున్నసారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



DANCE COMPETIONS
SEPT 17, 1988
SEE PAGE 5.

TRADE FAIR: P.19
SHORT STORY COMPETITIONS: 18

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID

AUGUST 1988

ADDRESS CORRECTION REQUESTED

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE BUYING

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

---

Specializing in transfer of residence.

మీ అభిరుచికి సరిపడే ఎలక్ట్రానిక్స్ వస్తువులకై
సరసమైన సంతృప్తికరమైన ధరలకై
శ్రీ నరసయ్య (బాబు) ను సంప్రదించండి.



### ఏమంది?

బాబు: మమ్మీ! ఇవాళ మా టీచర్, నీకింకా తమ్ముళ్ళ చెల్లాయిలు ఉన్నారా? అని అడిగింది.

తల్లి: అలాగా! అయితే నీ మీద మీ టీచర్ బాగా ఆసక్తి చూపిస్తోందన్నమాట. మరి నువ్వేకడివేనని చెబితే టీచర్ ఏమంది?

బాబు:హమ్మయ్య, బతికించావు అంది.

ఎస్.ఎల్.రెడ్డి, హైదరాబాద్.

### తేడా

—జీడిగుంట ఉషారాణి

'ఏమండీ విశాల గారూ! మీ పనిమనిషి వస్తే చెప్పండి దాంతో మాట్లాడాలి' అంది లలిత గోడ దగ్గర నిలబడి ఉన్న ప్రక్కింటావిడతో. 'అలాగే! ఏం మీరు కూడా పనిలో పెట్టుకుందామనుకుంటున్నారా?' అడిగింది విశాల.

'మా అమ్మావాళ్ళు వస్తున్నారు ఎల్లుండి. ఒక ఇరవై రోజులుంటుంది ఇక్కడ. ఆవిడ ఉన్నంతకాలమేనా పనిచేసి పెడ్తుందేమోనని' అంది లలిత.

ఈ లోపు లోపల్నుండి లలిత భర్త పిలవడంతో లోపలికి వెళ్ళింది. 'ఏమిటోయ్ పనిమనిషంటున్నావ్? వాళ్ళుచేస్తే నచ్చదు నేనే చేసుకుంటాను అంటూ గొప్పలు చెప్పి ఇప్పుడు నువ్వు చేస్తున్నదేమిటే' అంటూ ఎగతాళిగా నవ్వుతూ అడిగాడు.

'అదికాదండీ, అమ్మావాళ్ళు వస్తున్నారు కదా అందు కని ... నవ్వుతూ జవాబిచ్చింది.

'మరి ఇంతకుముందు మా అమ్మావాళ్ళు వచ్చినప్పుడు వారి పనిమనిషిని పెట్టుకోలేదే?'

'అదే అత్తగారికి, అమ్మకు ఉన్నతేడా! అత్తగారు కోడలు అన్ని పనిపాటలు తానే చేసుకుంటూ కష్టాలుపడుతూంటే సంతోషపడ్తుంది. మా కోడలు పనివంతురాలు అని మెచ్చుకుంటుంది. అదే తల్లి అయితే ఫ్రిజ్‌లు, గ్రైండర్, గ్యాస్ స్టవ్, పనిమనిషి, చాకలి ఇవన్నీ ఉంటే కూతురు కష్టపడనవసరం లేదు అన్నీఉన్నాయి ఇంట్లో. చాలా అదృష్టవంతురాలు అని సంతోషపడుతుంది. అందుకే మీ అమ్మగారు వచ్చినప్పుడు పని ఎక్కువగా ఉన్నా కూడా పనిమనిషిని పెట్టుకోలేదు. మన గ్రైండర్, ఫ్రిజ్ కనపడకుండా చేశాను. ఇప్పుడేమో అమ్మ వస్తోంది కాబట్టి నేను బాగా సుఖపడ్తుంటే సంతోషిస్తుంది. పనిమనిషిని కూడా పెట్టుకునేది అందుకే అని తెలివిగా లలిత చెప్పుకుపోతుంటే ఆమె భర్త నోరు వెళ్ళబెట్టి చూడసాగాడు ఆమె వైపు.

"ఉదయం" నుండి కృతజ్ఞతలు

ఏమిట్రా ! గోపాలం ఇవాళ హోమ్ వర్కు కరక్టుగా చేశావ్? అని అడిగారు మాష్టారు.

"మా నాంగారు వూళ్లో లేకపోతే నేనే చేశానండి" అన్నాడు గోపాలం భయంగా దిక్కు మోహం వేసి.

—అనుమకొండ నాగమల్లేశ్వరరావు,
మచిలీపట్నం




### 'ప్ర'పంచపదులు

**1**

సముద్రానికి చమురు పూస్తే జిడ్డు
పడుతుందా?
హిమనగానికి బొగ్గు పూస్తే నల్లబడుతుందా?
తలుపులూ కిటికీలు ఎంతగ మూసుకుని
వున్నా-
తరుముకొచ్చే కాలవాహిని తిరిగిపోతుందా-
ముసురుకొచ్చే ముదిమి తన వల విసర
కుంటుందా?

**2**

మసక పట్టిన అద్దమైనా ముఖం చూడక
మానుతామా?
ముసురుపట్టిన వేళనైనా ముందు సాగక
ఆగుతామా?
ఎన్నడో ఒకనాడు మృత్యువు తన్నుకొని
పోతుందిలే అని
దడలు పుట్టిన గుండెలో రక్తాన్ని పంపక
ఆపుతామా?
నడుంకట్టిన ఆశయాలకు పిడికిలెత్తక
వీగుతామా?

- డాక్టర్ సి. నారాయణరెడ్డి

తె.క.స
తెలుగు
సంస్కృతి
కి
ప్రతీక

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాంస్కృతిక పత్రిక

సంపుటి: 5 ఆగష్టు 1988 సంచిక: 7



**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**

**3 Darby Road, Somerset, NJ 08873**

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 873-2420

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


సమర్పించిన
— చిత్ర
([illegible])

## మామాట:

మన సమితి తరఫున మొట్టమొదటి సారిగా సాంవత్సరిక నృత్య పోటీలు న్యూయార్కులో సెప్టెంబరు 17, 1988న జరుగబోతున్నవి. ఈ మధ్య మన కార్యక్రమములలో పాల్గొనడానికి ఎంతో మంది చిన్నారులు, కుమారీలు ముందుకు వస్తున్నారు. మనం ఆనవాయితీగా జరిపే పండుగల కార్యక్రమములలో ఈ చిన్నారులందరికీ గుర్తింపు నివ్వడానికి అవకాశం దొరకడము లేదు. మన పిల్లలను ప్రోత్సహించడమే మన సమితి ఉద్దేశములలో ముఖ్యమయినది. ఈ విషయములన్నింటినీ గుర్తు పెట్టుకొని ఈ నృత్య పోటీలను ప్రవేశ పెట్టడమయినది. అందరూ ఇందులో పాల్గొనగలరని ఆశిస్తున్నాము. ఈ పోటీలవల్ల తమే గాక ఇతరులు ఏవిధంగా నృత్యం చేయగలరో తెలుసుకునే అవకాశం వుంటుంది. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించగలరనే ఆశిస్తున్నాము. వచ్చిన ఎంట్రీలను బట్టి కాల పరిమితి ఎప్పుడు మొదలుపెట్టబడేది తెలుపుతాము. మొట్టమొదటి సారిగా నిర్వహింపబడే ఈ పోటీలు జయప్రదము కావడానికి మీ యందరి సహాయ సహకారములు ఎంతో అవసరము. మీ అభిప్రాయములను లిఖిత పూర్వముగా గాని, ఫోనులో గాని నాకుగాని, మన ట్రస్టీలలో ఎవరికైనా గాని తెలియజేయండి. ఈ కార్యక్రమము తరువాత కార్యక్రమము దీపావళి...

ఇంతే మరి.

— రామకృష్ణ చలికొండ —
అధ్యక్షులు.

## విషయ సూచిక:


1. తేడా ... జీడిగుంట ఉషారాణి .. కథ .......... 3
2. ప్రపంచ పదులు .. డా. సి. నారాయణరెడ్డి ... గేయం ........ 3
3. Annual Dance competitions .. TFAS ........ 5
4. మామాట .............. 4
5. కంకుల దొంగ .. కథ .. వాసిపల్లి వెంకట సుబ్బారెడ్డి ...... 6,7
6. 20 Questions ... KV Rao ........ 9
7. పూజ ... కథ ... కే. సరోజ ........ 11,12,13
8. అజాతశత్రువే ... కథ .. పి. వెంకట్రామిరెడ్డి ...... 14,15
9. Vadlamudi Brothers ... NEWS ........ 15
10. ఇల్లాలి ముచ్చట్లు .. పురాణం సీత ........ 16
11. వార్తలు .............. 17, 18
12. TFAS NEWS & PROGRAMS ........ 19
13. short story competitions ........ 20
14. Letter to the Editor ........ 20
15. POEMS BY LAKSHMI VADLAMUDI ........ 21
16. HINDU RELIGION .. VENKAT KANUMALLA ...... 22,23
17. ఆకాశవాణి - హాస్య కథ ... వంగూరి చిట్టెన్ రాజు ...... 24,25,26
18. సుందరకాండము .. ఉషశ్రీ ........ 27
19. MATRIMONIAL ........ 28
20. కంప్యూటరు కవిత్వం ... ఇంద్రకి ........ 29
21. ESTATE TAXES ... VENKAIAH DAMA ...... 30,31
22. రంగముద్దు ... కథ ... ఆత్రేయ ........ 31
23. చౌర్యాయణం ... [illegible] - గేయం ........ 33
24. ANSWERS TO 20 QUESTIONS ........ 33
25. QUESTION OF THE MONTH ... KV RAO ...... 33
26. ANSWER TO THE QUESTION OF THE MONTH


your suggestions are welcome.


*EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

# THE TELUGU FINE ARTS SOCIETY, INC

*3 Darby Road, Somerset, NJ 08873*

TFAS announces the 1st annual Dance competitions on Sept. 17th 1988, to be held at IS-237, Rachel Carson Intermediate School, Flushing, New York, NY. The competitions will be held in various categories like Bharatanatyam, Kuchipudi, Kathak, Folk Dances and others based on the following rules. The competitions are to encourage the younger generation and the traditional culture.

**RULES:**

1. The dances, except Folk dances, will be held for three age groups.
   a) Age group up to and including 9 yrs.
   b) Age group from 10 yrs to 15 yrs (both included).
   c) Age group 16 yrs and above.
2. For folk dances, there are only two age groups.
   a) Age group below and including 12 yrs.
   b) Age group above 12 yrs.
3. In case of folk dances, competitions will be held for both solo as well as group performances.
4. In case of group performances, a minimum of three should be present and all participants must be of the same age group.
5. Marks for group performances will be awarded based on the whole group but not on any individual.
6. Each participant is allowed a maximum of 10 minutes only. After which negative points will be given.
7. Participants should make sure that the tape is without any problem. Any defect in the recording will lead to negative points.
8. Prizes will be awarded based on appearance, expression, talent. The decision of judges is final.
9. For any category there should be atleast 10 participants competing. If less than 10 are present then they will be given certificates.
10. The participant(s) should not announce his/her teachers name or the dance name before or after the dance. Doing so will result in negative points.
11. Cash prizes will be awarded to the best dancer in each category and to the Group.

**GENERAL:**

To participate fill-up the enclosed form below or give the details required below on white sheet along with a non-refundable amount of $15 (FIFTEEN DOLLARS ONLY) payable to TFAS, for each category. Separate forms are to be filled if a participant wishes to participate in more than one performance clearly specifying the category. Send the forms to the address given above before **August 30th, 1988** Attn: Chalikonda Ramakrishna.

*For further details contact: Madhavi Vemuri (201) 251-4983 or Mahesh (718) 458-6290*
M.D.N. Rao (201) 627-8245 *or Chalikonda Ramakrishna (201) 873-2420*

**********************CUT ALONG*********************************************************

*Name:* ______________________ *Age:* __________

*Category:* ______________________ *Solo/Group:* __________

*Address:* ______________________

______________________

*Phone:* ______________________

---

(FOR DIRECTIONS TO THE SCHOOL PLEASE SEE PAGE 9 of this issue )

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీలో
రు. 300 లు బహుమతి పొందిన కథ 6



# కంకుల దొంగ

వాసిపల్లె వెంకట సుబ్బారెడ్డి

శివరాత్రి వేడుకలు ముగిశాయి. ఇప్పుడు ఆ గ్రామంలోని రైతులందరి దృష్టి తమ పొలాల్లో ఇబ్బడిముబ్బడిగా పండి, కోతకు సిద్ధంగా వున్న జొన్న పంట వైపు కేంద్రీకరింపబడుతోంది. కొందరు కూలీలను సమీకరిస్తుంటే, మరి కొందరు కొడవళ్ళను సిద్ధం చేసుకుంటున్నారు.

రామయ్య కూడా అటకపై వున్న కొడవళ్ళను దించి వాటిని సానబెట్టించడానికి కొలిమి దగ్గరకు వెళ్ళబోతున్నాడు.

"రామన్నా!" బయటి నుంచి బిగ్గరగా కేక వినపడటంతో ఎదురుగా ఆజానుబాహుడు వీరయ్య నుంచొని వున్నాడు యమదూతలాగా! కండలు తిరిగిన కారు నలుపు శరీరం, ఎర్రని కండ్లు, గుబురు మీసాలు, మెడలో వెండి కడియం, చేతిలో దుడ్డుకర్ర - మాస్తే పిల్లలు దడుచుకునే ఆకారం! అతడు ఆ గ్రామ పరిసరాలలోని పంట పొలాలకు కాపలాదారుడు!

"నువ్వా వీరన్నా! ఏమిటిలా వచ్చావు?" ఆశ్చర్యంతో ప్రశ్నించాడు రామయ్య.

"నిన్ను రాములోరి గుడికాడికి పిల్చకరమ్మన్నారు పెదకాపు సిద్దారెడ్డి! అంతా ఆడనే వుండారు! పద!" అన్నాడు వీరయ్య.

"ఎందుకట?" ఆశ్చర్యపోతూ అడిగేడు రామయ్య.

"ఎందుకా? నీ కింకా తెలీదూ? ఊరు ఊరంతా గుడికాడ చేరుంటేను! అసలు దొంగతనం జరిగింది మీ చేలోనే రామన్నా!"

"దొంగతనమా! మా చేలోనా! నా కేమీ తెలీదు వీరన్నా! అసలేమిటో జరిగింది వివరంగా చెప్పు"

"అయ్యోరామ! ... నేను తెల్లవారుఝామునే మామూలుగా పొలాల మీదికి కాపలాకు వెళ్ళేనా! అలా వెళ్ళి, మీ ఉత్తరపు చేని గట్టు మీదికి చేరుకున్నా. అటు మాస్తునుగదా - దొంగ నరిసిగాడు నెత్తిన ఒక పెద్ద గోతాంతో ఉరుకులు పరుగుల మీద వస్తున్నాడు. నాకు అనుమానం వేసింది. వెంటనే వాడి వెనకాలే వెళ్ళి నడ్డిపున ఒక్క తన్ను తన్నినా. అంతే, వాడు ముందుకు తూలి పడిపోయేడు. ఆ గోతాం అల్లంత దూరాన పడిపోయింది. మాద్దును గదా! ఆ గోతాం నిండుగా ఇంతింతలావు కంకులు! ... వాడిని లేపి "ఎక్కడివిరా ఈ కంకులు?" అని గదమాయించేను. "రామన్నగారి చేలోవి!" అని గొణుక్కున్నాడు. పైగా వాడు బాగా తాగినట్టున్నాడు. నోట్లోంచి మాట కూడా సరిగా రావడంలేదు! ఏ పని పెద్ద మనుషులు మాసుకుంటారు లెమ్మని చెప్పి, వాడిని లాక్కొచ్చి రాములోరి గుడి ముందరి వేపసెట్టుకు ఇరగ్గట్టేశాను. వెళ్ళి పెదకాపుకు విషయం జెప్పేను. ఆయన్నిన్ను ఉన్నపళంగా పిల్చకరమ్మన్నారు. అదీ సంగతి! ఇక పోదాం పద!" అని తొందర పెట్టసాగేడు వీరయ్య.

అంతవరకు ముక్కు మీద వేలేసుకుని ఆలకిస్తున్న రామయ్య — "నీవు పోతూ వుండు, వెంబడే వస్తాను" అని పైపంచ కోసం లోనికి వెళ్ళాడు. ఇది విన్న ఆయన భార్య మంగమ్మ గయ్‌న లేచింది.

"దొంగ సచ్చినోడు. వాడి కన్ను మన చేని మీదే పడింది కాబోలు. ఆ ఉత్తరపు చేను ఈ యేడు జొన్న పంట విరగబండింది! కడముంతంత కంకులు! ఎన్ని గిల్లేడో ఏమో! ... ఏమయ్యో! నీవు మెత్తమెత్తగా మాట్లాడకుండా గట్టిగా మాట్లాడు! వాడికి గట్టిగా బుద్ధి వచ్చేట్లు చేయాల! లేకపోతే వాడు మళ్ళీ మన పొలాలలో పడి పండిన పంటను ఊడ్చుకపోతాడు! దొంగెదవ!" అని భర్తను హెచ్చరించింది వాడిని తిట్టుకుంటూ.

"సరేలే - నాకు తెలుసుగాని నీ పని మాసుకో-పో!" అంటూ రామయ్య గుడివైపుకు బయలుదేరాడు.

రామాలయం దగ్గర జనమంతా గుంపులు గుంపులుగా వున్నారు. రామయ్య వాళ్ళను తోసుకుని ముందుకు వెళ్ళేడు. నరిసిగాడు వేపచెట్టుకు కట్టబడి వున్నాడు. ప్రక్కనే కంకుల గోతాం వుంది. వాడు లజ్జతో తల వంచుకుని వున్నాడు. కళ్ళ నుంచి నీళ్ళు కారిపోతూ వున్నాయి. అప్పటికే తలా ఒకటి వడ్డించి నట్లున్నారు. వాడి వళ్ళంతా వాతలు తేలి వుంది! రామయ్య వాడివైపు తేరిపార మాశాడు. వీపుకు అతుక్కొనిపోయి వున్న పొట్ట, లోపలికి పీక్కుపోయి వున్న దవడలు! అవమానంతో కృంగిపోతున్న వాడిని మాసేసరికి రామయ్యకు కోపం స్థానే జాలి చోటుచేసుకుంది.

రామయ్య నెమ్మదిగా వాడి దగ్గరకు నడిచాడు. వాడు గడగడ వణకడం మొదలుపెట్టాడు. రామయ్య వాడిని చావగొడ్తాడని జనమంతా కడు ఆసక్తితో ఎదురు మాస్తున్నారు! వారికి నిరాశే ఎదురైంది!

రామయ్య వాడి తల నిమిరి —

"నరసయ్యా!" అని పిల్చాడు మృదువుగా. నరసయ్యకు నోటి నుంచి మాటలు రావడం లేదు.వాడు మూగగా రోదిస్తున్నాడు! రామయ్య తలెత్తి అటు వైపు మాశాడు. ఎదురుగా గుడి ముందు నులక మంచం మీద పెదకాపు ఆసీనుడై వున్నాడు-మీసం సవరించుకుంటూ.

"ఏం రామయ్యా, వాడినేం ముద్దుగా పలకరిస్తున్నావు-రెండు తగలనీక? అందరి వంతైపోయింది! సొమ్ము పోగొట్టుకున్నోడివి నీవే ఇక మిగిలుండేది - కానీ! ఇక వాడీ జన్మలో దొంగ పనులు చేయకుండా బుద్ధి రావాల! దొంగ లద్దాక!" అన్నాడు పళ్ళు నూరుతూ.

రామయ్య నెమ్మదిగా ఆయన వద్దకు నడిచేడు.

"అయ్యా, రెడ్డిగారూ! నరసయ్య మా చేలో కంకులు దొంగతనంగా కోశాడని మీరు పొరబడ్డారు!"

పెదకాపు ఎగిరిపడి —"ఆ ఏంది, మళ్ళాచెప్పు!" రామయ్య మాటలను నమ్మలేకపోతున్నాడు పెదకాపు. రామయ్య గొంతు సవరించుకున్నాడు.

"వాడిని అసలు మా చేలోకి వెళ్ళమంది నేనే! చీకటితో వెళ్ళి ఉత్తరపు చేలో బాగా పెద్దవిగా వుండే కంకులు మాచి ఒక బస్తాడు గిల్లకరారా అని చెప్పాను పిత్తనాలకు రాలగొట్టుకోడానికని. నేనే వాడి చేతికి గోతామిచ్చి పంపేను! ఆ ముదనష్టపోడు బాగా తాగి వున్నందువల్ల వీరయ్యకు బదులు జెప్పలేకపోయాడు! అందువల్ల వాడు నిజంగా దొంగిలించాడనే అనుమానంతో వీరయ్య వాడిని ఇక్కడికి లాక్కొచ్చి కట్టివేశాడు! ఇదీ అసలు జరిగింది!"

ఇది విని పెదకాపుతోటి అక్కడున్న వారంతా నిర్ఘాంతపోయేరు! దొంగ నరిసిగాడు నిజంగా దొంగతనం చేయలేదా? నమ్మలేకపోతున్నారు రామయ్య జవాబును విని.

"నిజమేనంటావా నీవు జెప్పేది?" ప్రశ్నించేడు గంభీరంగా పెదకాపు. ఆయనకు కడుపు మండిపోతోంది. నరసయ్యపై వేయబడే అపరాధ రుసుము చేజారిపోతున్నందుకు విపరీతమైన బాధ కలుగుతున్నది. పాపం, అనుభవిస్తున్న ప్రాణం కదా!

"అబద్ధం ఆడాల్సిన అవసరం నాకేమొచ్చింది? నేను వాడిని కంకులు కోయడానికి చేలోకి పంపింది యదార్థం!" దృఢంగా వుంది రామయ్య సమాధానం.

పెదకాపు చివాలున లేచి వ్యంగ్యంగా —

"అయ్యో! ఉత్తపుణ్యానికి వాడిని బాదేశాము గదరా! ఒరేయ్ వీరయ్యా! వాడి కట్లు విప్పదీసెయ్!" అని ధుపుక్కున వుమ్మేసి నోట్లో వున్న చుట్ట పీకెను నేలకేసి కొట్టి చరచరా వెళ్ళిపోయాడు. జనమంతా ఆశాభంగంతో వెళ్ళిపోవడం మొదలెట్టారు.

వీరయ్య ఉసూరుమంటూ వాడికి కట్టి వున్న తాళ్ళను ఊడదీశాడు. రామయ్య ఆ జొన్న కంకుల గోతాన్ని నరసయ్య తలపైకెత్తాడు. ఆయన ముందు నడుస్తుంటే వాడు ఆయన వెనకాలే కుంటుకుంటూ నడవసాగేడు.

రామయ్య ఇంటి దగ్గరకు చేరుకున్నాక - ముందు పంచలో కంకుల గోతాన్ని పడవెయ్యమని చెప్పి లోపలికి వెళ్ళేడు. మానెడు జొన్నలను చేటలో పోసుకుని తీసుకొచ్చి — "తుండుగుడ్డ పట్టు!" అని వాడి కండువాలో పోశాడు.

వాడు చటుక్కున ఆయన పాదాల మీద పడి రోదించసాగేడు. "కంకులు గిల్లినందుకు కూలిరా!" అన్నాడు రామయ్య దరహాసంతో.

"అయ్యా! నా జన్మలో ఇక నేను దొంగతనం చేయను! బుద్ధి వచ్చింది. మీలాంటి ధర్మాత్ముల చేలో దొంగతనంగా కంకులు కోసిన పాపిని! నన్ను క్షమించండి!" అని వాడు ఆయన కాళ్ళను చుట్టేశాడు.

"నాకు కావల్సింది అదేరా! నీవీ నీచ వృత్తి మానుకుని సంఘంలో పరువుగా బతకడం నేర్చుకో. కష్టించి బతకడంలోనే వుందిరా తృప్తి! అప్పుడే నీవు మనిషివవుతావు!"

"అలాగే బాబూ! అలాగే! మీ పాదాల సాక్షిగా చెబుతున్నాను. నా జీవితంలో ఎప్పుడూ దొంగతనం చేయను. కాని నన్నెవ్వరూ నమ్మరు బాబూ! నా కింత పని ఇప్పించండి. మీ మేలు ఎన్నటికీ మరచిపోను!" దీనంగా బతిమలాడసాగేడు.

"అలాగే! రేపటి నుంచి మీ భార్యాభర్తలిరువురూ కోతలకు మా పొలంలోకి రండి! తర్వాత కూడా నీకు ఏదో ఒక పని చూపుతాను. అంతేగాదు, మంచి రోజు చూసి చెప్తాను - "మా గేదెల్లో ఒక మంచి పాడిగేదెను నీకు తోలిపెడ్తాను- పాలికి మేపుకుంటూ నీవు, నీ పిల్లలూ సుఖంగా, గౌరవంగా బతకండి!" రామయ్య మాటలకు నరసయ్య కనుల వెంట ఆనంద భాష్పాలు రాలినై.

"అంతా మీ చలువ బాబూ! నా పిల్లలు అదృష్టవంతులు! [illegible]నిప్పించండి బాబూ!" అని రామయ్య దగ్గర సెలవు తీసుకుని బయలుదేరాడు - నరసయ్య జొన్నగింజల మూటను భుజాన వేసుకుని.

పొరిగిరిటికెళ్ళిన ఆయన భార్య మంగమ్మ ఉరుకులు పరుగులతో వచ్చింది జరిగింది పిల్లల ద్వారా తెలుసుకుని.

"అయినా ఇదేం చోద్యమయ్యా! ఇలా ఎవరైనా చేస్తారా? వాడు చేసిన పనికి కూలి గింజలిచ్చి పంపేరా? ఎవరైనా వింటే నవ్విపోతారు!" అని రుసరుసలాడడం మొదలెట్టింది. అందుకు రామయ్య నవ్వుతూ —

"అవును మరి! వాడు గోతాం కంకులు గిల్లినందుకు కూలి ఇవ్వడం న్యాయమే కదా! చూడు -. ఒక మనిషిని బాగుపరచడంలోనే వుంది గొప్పతనం! నేనే గనక - నిజంగా వాడే దొంగతనం చేశాడని వాడి నేరాన్ని అంగీకరించి వుంటే - పెదకాపు వాడికి వందో, రెండొందలో అపరాధ రుసుం వడ్డించేవాడు. ఆ రుసుమును వాడి ప్రాణాలను తీసి వసూలు చేసేవాడు. కాని, ఆ డబ్బు పేరుకు మాత్రం దేవుడికి అనేగాని, ఆయన సొంతానికే వాడుకుంటాడనేది బహిరంగ రహస్యం! ఇలా ఈ గ్రామంలో రకరకాల నేరాల క్రింద వసూలైన అపరాధ రుసుములు ఎన్ని వేలు దిగమింగి వున్నాడో ఆ దేవుడికే ఎరుక! అందుకనే వీడికి ఆ అపరాధ రుసుం తప్పించాను. లేకపోతే - ఆ డబ్బు కొరకు మళ్ళీ వీడు దొంగతనం చేయాలి గదా! అందుకనే వాడిని మనిషిగా మారుద్దామని, మంచి మార్గంలో నడిపిద్దామని ఇలా చేశాను. చేసిన నేరానికి శిక్ష అంటావా? నలుగురి చేతా తన్నులు, చీవాట్లు దండిగానే లభించాయి! ఇప్పటికైనా వాడు బుద్ధి తెచ్చుకుని మంచి మనిషిగా మసలగలిగాడంటే నా ప్రయత్నం సఫలమయిందనే భావిస్తాను! అంతే! ... నేను చేనిదాకా వెళ్ళొస్తా!" అంటూ రామయ్య నెమ్మదిగా నడక సాగించేడు చేలవైపు.

"బాగుంది సంబడం!" అంటూ మూతిని మూడు వంకర్లు తిప్పుతూ పశువుల కొట్టాం వైపు వెళ్ళింది మంగమ్మ.

* (పాలికివ్వడమంటే - గేదెను మేపుకుంటున్నవాళ్ళు పాడిని పూర్తిగా అనుభవించవచ్చు. ఈనిన దూడలలో సగ భాగం హక్కు వుంటుంది. కాని, అసలు గేదె ఎప్పటికీ సొంతదారునిదే. ఇలాగ కోడిపెట్టలను కూడా పాలికిస్తారు. ఈ పద్ధతి రాయలసీమ కుగ్రామాలలో ఇప్పటికీ వుంది.)

రైటుకు వ్యతిరేక పదమేమిటి నాన్నా!
రవి వాళ్ళ నాన్నని అడిగాడు.
బస్సు కండక్టరుగా పనిచేస్తున్న రవి తండ్రి ఇచ్చిన సమాధానం- "హోల్డాన్" రా.
వెధవ! ఆ మాత్రం తెలీదు.

—వల్లంకొండ శ్రీనివాసరావు.
హైదరాబాదు





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.RAO.

In this forum, every month 20 interesting questions will be asked and answers provided elsewhere in this issue.
In this issue, the subject is about coffee, the most popular soft drink in USA

1. How was coffee "discovered" ?
2. Where was it grown first ?
3. Which countries grow it now ?
4. Which three countries are leaders in production of coffee ?
5. What is the color of the coffee flower ?
6. Which two factors control the growth of coffee plant ?
7. Is coffee plant affected by diseases ?
8. After the berries are picked, how are the coffee seeds obtained ?
9. How tall can a coffee plant grow ?
10. How many varieties of coffee are sold in the market ?
11. With what seeds/grains is coffee mixed and sold in some countries ?
12. How are decaffeinated and freeze dried coffees made ?
13. How to get the best flavour of the coffee ?
14. Does coffee make a person sober ?
15. Who are the heaviest drinkers of coffee ?
16. Which is the costliest coffee ?
17. Where does International Sales of coffee take place ?
18. International Coffee Agreement....- what is it ?
19. Is coffee "addicting" and does it really affect the heart ?
20. Does India grow coffee ?

Answers on page no..33.

**DIRECTIONS FOR RACHEL G. CARSON SCHOOL, FLUSHING, NY.** On Route 495 (Long Island Express Way East or West) take Main Street (Exit 23) and go North. After Booth Memorial Medical Center Make A right onto Elder Street and another right onto to Colden Street. Find the School on the Left. On Northern Boulevard go south on Main Street and after about $1\frac{1}{2}$ miles make a left on Elder Street and another right onto Colden Street. Find School on your left.

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- ◇ **Checking and Savings Accounts (at New York Branch)**
- ◇ **Certificates of Deposit including Euro dollar deposits**
- ◇ **Remittance Facilities**
- ◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**

100 WALL STREET, 21st Floor, New York, New York 10005

**800-221-2889 MURTY 212-747-5018**

MEMBER, NASD / SIPC



**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING

AGENCY

SUITE 1412,1 Hanson Pl

BROOKLYN,N.Y.11243

(718) 622-4300



**LAKSHMI PALACE**

**********************************

HOUSE OF QUALITY PRODUCTS

103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006

NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES

★ GROCERIES

★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES

★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.

SUN. 12 - 5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# పూజ ... కె. సరోజ, TORONTO CANADA.

ఉదయం ఆరున్నర గంటల సమయం.

"అరుణాంమల కోమల పాదయుగా!
ప్రణతాఖిల విస్తృత భవ్యగుణా! ..." స్టీరియోలో శ్రీరామ సుప్రభాతం నెమ్మదిగా, మధురంగా వినిపిస్తోంది. వినయ భూషణరావు గారు కాలకృత్యాలు తీర్చుకుని, సంధ్య వార్చుకుని.. తాను స్వయంగా కాఫీ తయారు చేసుకుని, త్రాగి, వింటర్ కోటు వేసుకుని స్కూల్ కి బయలుదేరారు.

గెరాజ్ లో నుండి కారు బయటకు తీసి, అలవాటు ప్రకారం ఆవగింజంతైనా ఆలస్యం కాకుండా కారు నడుపుతున్నారన్న మాటే గాని.. ఆయన మనస్సు ఆయన స్వాధీనంలో లేదు.

"పూజ" తమ ఏకైక గారాబు పట్టి. తమ పూజల ఫలితంగా ఉద్భవించిన పూజాపుష్పం. తమ సంప్రదాయ సరిగమలలో ఒక కమ్మనటి 'రాగం'. తను అల్లారు ముద్దుగా పెంచిన తన కంటిపాప. ఇంటి వెలుగు. ఆచార వ్యవహారాలకూ, సంస్కృతీ సంప్రదాయాలకూ, హైందవమతానికీ, బ్రాహ్మణత్వానికీ, భారతీయ జీవన సరళికీ.. తానిచ్చే విలువ, గౌరవం క్షుణ్ణంగా తెలిసి కూడా.. ఇలాంటి నిర్ణయం తీసుకుంటుందని తాను కలలో కూడా ఊహించ లేదు.

కారు వేగాన్ని వందకిలోమీటర్లకు హెచ్చించారు రావుగారు.

...x.....x....x....x—...x

వినయ భూషణంగారు నిజంగానే సార్థక నామధేయులు. ఆయన కెనడా వచ్చి పాతికేళ్ళు కావస్తోంది. పదహేను సంవత్సరాలు Vancouver లో వుండి, తొమ్మిదేళ్ళక్రితం టొరాంటో వచ్చారు. ఒక పబ్లిక్ స్కూల్లో ఫిజిక్స్ టీచరు. 'ఏదేశమేగినా, ఎందుకాలిడినా' అన్న రాయప్రోలు వారి దేశభక్తి గేయాన్ని మననం చేసుకుంటూ... కెనడాలో నివసిస్తున్నా.. అచ్చమైన ఆంధ్రదేశపు జీవితాన్నే గడుపుతున్న సదాచార సంపన్నుడు. మనం ఎక్కడవుంటే అక్కడ మనకనుకూలమైన వాతావరణాన్ని సృష్టించుకోవచ్చునన్నది ఆయన అభిమతం. అంతేగాక ఆయన ఆచరిస్తున్నారు కూడా. ఫలానా తెలుగు గ్రంథం కావాలన్నా.. పత్రిక కావాలన్నా.. పురాణాలు, నవలలు ఏది కావాలన్నా.. ఆయన స్వంత గ్రంథాలయములో లభిస్తాయి. ఆయనకు (కార్యేషు మంత్రి... కరణేషు దాసి...) అన్ని విధాల చేదోడు వాదోడుగా వుండే జయమ్మ స్వయానా ఆయన మేనమామ కూతురు. ఆమెను పెళ్ళాడటం తన అదృష్టమని యిప్పటికీ అనుకుంటూనే వుంటాడు.

చలిదేశం కావటం వల్ల జయమ్మను అంత ఉదయాన్నే లేపి.. ఇబ్బంది పెట్టటం ఆయనకు ఏమాత్రం యిష్టం వుండదు. అందుకే కాఫీ కూడా తనే పెట్టుకుని త్రాగుతారు. జయమ్మ నిదానంగా లేచి.. స్నానపానాదులు ముగించుకుని వంట ప్రారంభిస్తుంది. ఆమె ఆదర్శ గృహిణి, వారిది అనుకూల దాంపత్యం.

వాళ్ళ అనురాగ ఫలితమైన 'పూజ'కు యిప్పుడు ఇరవై రెండేళ్ళు. ఆమె టొరంటో యూనివర్శిటీలో బి.ఏ. ఫైనలియర్ చదువుతోంది. తల్లిదండ్రుల పట్ల భక్తి - గౌరవం కలిగిన అందమైన, అణకువ గల మంచిపిల్ల. ఇంతవరకెప్పుడూ పెద్దల మాటను త్రోసి రాజనలేదు. అందుకే ఆమె నిర్ణయం అమితంగా కలవర పరుస్తుందా దంపతుల్ని.

ఆరోజు.. పాఠం చెబుతున్నా.. అన్యమనస్కంగా వున్నారు వినయభూషణంగారు. ఇద్దరు ముగ్గురు స్టూడెంట్లు కూడా "ఏం సార్! ఒంట్లో బాగా లేదా?" అని ప్రశ్నించారు. సమాధానంగా "ఏం లేదంటూ" చిరునవ్వు నవ్వారే గాని, ఆ నవ్వు సహజంగా లేదని ఆయన్నెరిగిన వాళ్ళు పసి కట్టేశారు.

జయమ్మ పరిస్థితీ అలాగే వుంది.

పూజ యథాప్రకారం యూనివర్శిటీకి వెళ్ళిపోయింది. జయ జయమ్మ యాంత్రికంగా మడి కట్టుకుని, వంటచేసి, దేవుడికి నైవేద్యం పెట్టింది. ఆరోజు తనకు భోజనం చేయబుద్ధి కావటం లేదని.. భార్యను భోంచేయమని, భూషణం గారు పన్నెండు గంటలకు ఫోను చేశారు. ఆయనకు తినబుద్ధి అయ్యేకపోతే.. తనకా తినాలనిపించేది!! జయమ్మ కూడా భోజనం చేయలేదాపూట.

ఆ రోజు సాయంత్రం తమ మేనల్లుడు, 'రాము' ఇండియా నుండి వస్తున్నాడు. అతను బుద్ధిమంతుడు. విద్యావంతుడూనూ. మంచి స్ఫురద్రూపి.... పూజ తమ మాట జవదాటదనే భ్రమలో పడి, అతన్ని రమ్మనటం జరిగింది. ఎన్నోసార్లు 'రాము' అందగాడు, నాకు ఇష్టం అతనంటే.. అన్న పూజ మాటల్ని మరోక రకంగా అర్థం చేసుకున్నారు ఆ యిద్దరూనూ!

ఎంత పొరపాటు జరిగిపోయిందీ!

పూజను పెళ్ళాడటానికి కెనడాలో స్థిరపడే నిమిత్తం వస్తున్నాడు. తామిద్దరూ ముందే పూజను సంప్రదించవలసింది! ఇప్పుడు రాముకు ఎలా సర్ది చెప్పటం! వదినెగారికి కోపం వస్తుందేమో! ఎట్లాగా!!!

జయమ్మ మనస్సు పరిపరి విధాల పోతోంది. ఎందుకొస్తున్నదో యీ వర్ణసంకరం.. మంచికో... చెడుకో.. అలా ఆలోచిస్తూనే... నిద్రలోకి జారిపోయిందామె...

మూడు గంటలకు వినయ భూషణంగారొచ్చి, లేపేవరకూ.. ఆమెకేవో పీడకలలు వస్తూనే వున్నాయి.

జయమ్మ లేచి.. టీ చేసి.. ఆయనకో గ్లాసు అందిచ్చి.. తనో గ్లాసు తీసుకుంది.

"భోజనం ఏం చేసిందనే! ఇప్పుడైనా తీసుకోవచ్చుగా!" బాధగా పలికిందామె.

"నువ్వు కాస్త నోరు మూసుకుంటావా!" ముప్పైఏళ్ళ వాళ్ళ వైవాహిక జీవితంలో ఆయన కసురుకోవడం ఇదే ప్రథమం.

అవాక్కయిన జయమ్మ అర్థం చేసుకుంది వెంటనే.

....x....x...x

భూషణంగారు ఎయిర్ పోర్టుకు వెళ్ళి.. మేనల్లుణ్ణి రిసీవ్ చేసుకుని తీసుకవచ్చారు. రాము ఎంతో సరదాగా వున్నాడు. మధ్యమధ్య భూషణంగారు తన అక్క, బావల . తెలుసుకుంటూనే వున్నారు. .... రాము ఉత్సాహం చెప్పనలవి కాదు. అతని చదువంతా విజయవాడ, వరంగల్ ప్రాంతాల్లో జరగటం వల్ల.. ఆంధ్రదేశపు సరిహద్దులూ, భారతదేశపు ఎల్లలూ దాటడం ఇదే మొదటిసారి. తనంటే ప్రాణం పెట్టే మేనమామ, దేవతలాంటి అత్తయ్య ... తన జీవిత భాగస్వామిని కాబోయే పూజ.. మరిక అతనికి సంతోషం గాక ఏమవుతుంది!!

ఇంటికి వచ్చాక.. ప్రయాణపు బడలిక అనుకూడా అనుకోని రాము వెంటనే మామయ్యకూ, అత్తయ్యకూ, "పూజ"కు పేరు పేరునా బహుమానాలు తన తల్లి పంపినవి ఇచ్చాడు. పూజకోసం తను ప్రత్యేకంగా కొన్న కానుకలనందజేశాడు.

"రేపే ఉద్యోగప్రయత్నాలు ప్రారంభిస్తాను మామయ్యా" అన్నాడు.
"తొందరేమీ లేదు. కాస్త విశ్రాంతి తీసుకో." అన్నారు భూషణంగారు.

రోజులు గడుస్తున్నాయి. రాము ఇంజనీరుగా ఒక చిన్న కంపెనీలో జాయిన్ అయ్యాడు.

ఫ్రాంజను చూసినప్పుడల్లా రామూ కళ్ళు అల్లరిగా-చిలిపిగా చూస్తున్నాయి. కొన్ని సార్లు ఆ కళ్ళల్లో ఏదో మెరుపు. ఫ్రాంజ ఏమాత్రం ప్రత్యేకతలు లేకుండా అతి మామూలుగా మసలుతోంది. అప్పుడప్పుడూ రామూను కూడా బయటకు తీసుకెళ్తోంది. రాము ఎన్నో సార్లు... పెళ్ళి కబురు చెప్పాలనుకుని.. తను మరీ తొందర పడకూడదని ఊరుకున్నాడు.

నెల రోజులు గడిచాయి.

"అత్తయ్యా! పెళ్ళి ముహూర్తం నిశ్చయించాగానే, అమ్మా వాళ్ళకు ఉత్తరం వ్రాస్తే.. వీలును బట్టి అమ్మా-నాన్నా ఇద్దరూ వస్తారు" చెప్పాడు రాము.

కలవర పడుతూ భర్త వంక చూసింది జయమ్మ.

వినయభూషణం గారు గొంతు పెగల్చుకుని...

"ఒరే రామూ! చిన్న వాడివైనా.. నన్ను క్షమించాలిరా!" రామూ దగ్గరగా వచ్చి.. అతని రెండు చేతులూ పట్టుకున్నారు భూషణంగారు.

"ఇదేమిటి మామయ్యా...!" కంగారుగా చేతులు విడిపించుకొని లేచి నిలబడ్డాడు రాము.

"అవునురా! నీతో ఈ విషయం ఎలా చెప్పాలా!" అని ఇలా చస్తున్నాను."

ఆయన గొంతు జీరబోయింది.

"ఏమైంది మామయ్యా!" ఆందోళనగా అడిగాడు రాము.

"ఫ్రాంజ తన వాళ్ళలోనే భర్తను తానే ఎన్నుకుంది. ఒక కెనడీయుడ్ని. కిరస్తానీ వాణ్ణి. దాని పెళ్ళి గురించి ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. తృళ్ళి పడిపోయిన రాము తమాయించుకున్నాడు. తిరిగి ఆయనే మాట్లాడసాగారు. "మేనల్లుడైతే కొడుకు లేని కొరత తీరుతుందనుకొన్నాము. నీలో ఆశలు రేపినందుకు నేనూ, మీ అత్తయ్య ఎంతైనా చింతిస్తున్నాము. నన్ను నేనైనా వదులుకుంటాము గానీ, సాంప్రదాయానికి సమాధి కట్టలేను. ఆ చర్చికి వెళ్ళలేను. ఆ ముసుగుల వివాహం చూడలేను.... ఫ్రాంజను పెళ్ళి కూతురిగా – నిన్ను పెళ్ళి కొడుకుగా.. మీ పెళ్ళి వైభవం.. ఏవేవో ఊహించుకున్నాం."

అన్నీ గాలి మేడల్లా కూలి పోయాయి.

తను నిన్ను భర్తగా అంగీకరించలేదట. తనకా ఉద్దేశ్యమూ లేదట. ఈ విషయం నువ్వు వచ్చే రోజుకి ఒక్క రోజు ముందు చెప్పింది....."

ఇంతలో అక్కడికి వచ్చింది ఫ్రాంజ.

"అవును రామూ. సందర్భము చూసి నేనే చెబ్దామను కున్నాను. అమ్మా, నాన్నల తరఫున నేను క్షమాపణ వేడుకుంటున్నాను."

"మీ అమ్మా, నాన్న చచ్చారనుకుని... తర్పణాలు విడిచి.. పెళ్ళి చేసుకోవే... నాకసలు కూతురే పుట్టలేదనుకుంటాను." గట్టిగా అన్నారు భూషణం గారు.

"ఇంకెక్కడి అమ్మా నాన్నండీ. ఏనాడైతే ఆ తెల్లవాణ్ణి పెళ్ళాడాలని నిశ్చయించుకుందో, ఆనాడే మనకు తిలోదకాలు వదిలిందీ" దుఃఖంలో గాద్గదికంగా అన్నది జయమ్మ.


# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

# పూజ (ముగింపు)

"రామూ! ఎలాగూ వచ్చావు గనుక నా పెళ్ళికి వచ్చి, మమ్మల్ని ఆశీర్వదించరూ."

గొంతు గాద్గదికంగా ఉన్నా పూజ పలుకులు స్థిరంగా వున్నాయి. "అమ్మా! నాన్నా! సరిగ్గా యింకా మూడు వారాల్లో నేనూ-పాల్ పెళ్ళి చేసుకోబోతున్నాం. పెళ్ళి చర్చిలో జరుగుతుంది. మీరు మీ మనసుల్ని సమాధాన పరుచుకోగలుగుతే తప్పక వచ్చి, మమ్మల్ని దీవించండి. లేకపోతే బలవంతం మటుకు లేదు. రామూతో చనువుగా వుండేది ఒక స్నేహితుడిగానూ, ఆత్మీయుడిగానూ తప్ప మరో విధంగా కాదు. దాన్ని మీరందరూ, యింత అపార్థం చేసుకుంటారనుకుంటే... అసలప్పుడే చెప్పేదాన్ని. సరే.. అయిందేదో అయింది. ఇది నా జీవితం. నూరేళ్ళ పంట. నాకు కావలసిన విధంగా మలుచుకొన్నాను. పెళ్ళి విషయంలో మాత్రం మీ మాటను మన్నించలేకపోతున్నందుకు క్షమించండి."

చేతులు జోడించి, కన్నీళ్ళు నిగ్రహించుకోలేక అవతలికి వెళ్ళింది పూజ.

ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్ళి.. అటూ-ఇటూ అసహనంగా పచార్లు చేయసాగారు. మొదట రాము పచార్లు ఆపి.. ఆలోచించి.. ఒక నిర్ణయానికి వచ్చాడు. జయమ్మ వెక్కి వెక్కి ఏడుస్తోంది. భూషణంగారు భగవద్గీతలో పదహేనవ అధ్యాయం పఠించసాగారు. పూజ కొద్దిసేపు ఏడ్చి... ముఖం కడుక్కొని.. మేకప్ వేసుకొని వచ్చి. పెళ్ళికి ఎవరెవర్ని పిలవాలో, ఏమేమి కొనుక్కోవాలో లిస్టు రాసుకోసాగింది. పాల్ సేల్స్‌మెన్ కనుక అతనికి ఆకర్షణీయమైన దుస్తులు కొనాలని కూడా రాసుకుంది.

× · × ... × ... × ... × – × ...

వినాయకుడి దేవాలయం కోలాహలంగా వుంది. విరాట్టుల వినాయకుడు, మరొక పక్క అమ్మవారు.. ఆ మూల విరాట్టుల తేజస్సు భక్తులకు ఎంతో శాంతిని కల్గిస్తోంది. అక్కడే కుడివైపున వున్న కళ్యాణమండపంలో.. ఆర్యసమాజ పద్ధతిని అనుసరించి.. పురోహితులు పాల్ చేత హోమం చేయించారు. యజ్ఞం పూర్తి కాగానే అతనికి యజ్ఞోపవీతం వేసి, గాయత్రి మంత్రం ఉపదేశించారు. రెండు మూడు గంటల కాలంలో పాల్, ప్రసాద్‌గా మారిపోయాడు.

పూజా, ప్రసాద్‌ల వివాహం స్నాతకంతో ప్రారంభమైంది. కాశీయాత్ర సమయంలో రామూ, పూజ అన్నగా వ్యవహరించాడు. గౌరీపూజ, కన్యాదానం, మంగళసూత్రధారణ, తలంబ్రాలు, సదస్యం, నాగవల్లి, అప్పగింతలూ చు,చ, తప్పకుండా యథావిధిగా జరిగాయి. పాల్ కుటుంబ సభ్యులకలా యిది ఒక సరదాగా వుండింది కానీ.. ఏమాత్రం ఇబ్బంది కలిగించలేదు.... పాల్‌కి ధోవతిలో కొద్దిగా ఇబ్బంది కలిగినా.. అతనంత సీరియస్‌గా తీసుకోలేదు.

తల్లిదండ్రులకంటే ముందుగా... పూజ, రాము దగ్గరకు వచ్చి.. "అమ్మా, నాన్నలనీ- ఇటు పాల్‌నీ ఒప్పించి కన్విన్స్ చేశావు. నిజంగా నీ ఋణం తీర్చుకోలేను" అంటూ రామూ కాళ్ళకి నమస్కరించింది. పాల్ కూడా జత కలిశాడు.

"మీకంటే చిన్నవాడినే" పాల్‌తో అన్నాడు రాము.

"వయస్సుకాదే సంస్కారం" కృతజ్ఞతగా నవ్వాడు పాల్.

"పూజ ఎవరైనా చేయగలరు మామయ్యా! కానీ ఎంతో మంది ఏకాగ్రతతో చేయలేరు. పూవ్వులు ఎన్ని రకాలు వున్నా అన్ని పూజకు అర్హత కలిగినవి కొన్నింటికే సౌరభం వున్నట్టుగానూ. అలాగే ఆలయానికి వచ్చేవారందరూ భక్తిపరులు కారు. దైవానికి పూజ చేసిన పుష్పాలు కొద్దిమందికి మాత్రమే లభ్యమవుతాయి. పూజ సల్పిన తరువాత దైవసన్నిధిలో ఒకే ఒక్క సంపెంగ పూవో లేక గులాబీ పువ్వో వుండవచ్చు. ఏ అర్హతైన భక్తుడో, భక్తురాలో గ్రహించగలిగే అదృష్టం వుంటుంది. ఇప్పుడు కూడా అంతే జరిగింది. ఈ పూజా పుష్పాన్ని అందుకోగలిగిన ఘనత పాల్‌కి దక్కింది. అంటే అర్హత గల వ్యక్తి చెంతకు చేరింది.

ఈ వధూవరుల వైవాహిక జీవితం పూవూ, తావి లాగా, పాలూ-నీళ్ళులాగా, ఉప్పూ-పప్పు చందంగానూ శ్రుతిలయల లాగానూ చిరకాలం వర్ధిల్లాలని మనందరి పక్షాన కాంక్షిస్తున్నా". రాము శుభాకాంక్షలు చెప్పిన రీతికి అందరూ విస్తుపోయారు. గుడికి వచ్చినవారందరూ దైవదర్శనార్థం తాము వచ్చామనే సత్యాన్ని విస్మరించి చెవులు అప్పగించేశారు.

ఆయిదున్నర అడుగుల ఎత్తుగల పాతికేళ్ళ యువకుడైన 'రాము' హిమాలయం కంటే ఉన్నతంగా కనిపించాడు ఆనాడు భూషణంగారి కళ్ళకి. ★


NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.


---

ఏడుస్తున్న బుల్లి కొడుకుని వాళ్ల నాన్న అడిగాడు: అబ్బీ, ఎందుకురా ఏడుస్తున్నావ్? - అని.

'నాన్నా, అమ్మని రూపాయి అడిగితే, అర్ధరూపాయే యిచ్చింది.'

'లోకం తీరే అంతరా, బాబూ! ఏదడిగినా సగమే దొరుకుతుంది. రేషన్ షాపుకెళ్లి పది కిలోల బియ్యం అడిగితే, అయిదు కిలోలే యిస్తారు. పెళ్లిలో కట్నంతోబాటు కారు అడిగితే, స్కూటరిస్తారు....'

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీలో రు. 150 లు గెలుపొందిన కథ

# 'అజాత శత్రువే అలిగిన నాడు'

పి. వెంకట్రామిరెడ్డి



"రవిబాబూ! పట్నం పోతున్నాను. ఏ ఇత్తనం బాగుంటదో కొంచెం రాసివ్వు. తెచ్చుకుంటాను" చంద్రయ్య ఆ రోజు పొద్దున్నే వచ్చి అడిగాడు. బావి కింద తనకున్న అయిదెకరాలలోను పత్తి వేయనున్నట్టు ఆ ముందురోజే నాతో చెప్పాడు. ఒక హైబ్రిడ్ వెరైటీ పేరు చీటీ మీద వ్రాసి చంద్రయ్య చేతికిచ్చాను.

నేను బి.ఎస్సీ. అగ్రికల్చర్ చదివి, ఉద్యోగం చేయడం ఇష్టంలేక మా ఊళ్లోనే మాకున్న పొలాన్ని సాగు చేయిస్తున్నాను. నాకొంచెం కొత్త విషయాలు తెలుసన్న ఉద్దేశంతో మా ఊళ్లోని రైతులు అప్పుడప్పుడు నా సలహా కొరకు వస్తుంటారు. రెండేళ్ల కిందట పత్తిలో రైతులకు పెద్ద దెబ్బ తగిలింది. దాంతో ఇంకా కోలు కోలేదు. అందుకే పోయిన సంవత్సరం పత్తి వేయడానికెవ్వరూ సాహసించలేదు. అయితే ఆశ్చర్యంగా వేసిన కొందరికి మంచి లాభాలు వచ్చాయి. అంతే! మళ్లీ ఈ సంవత్సరం పత్తి మీద పడ్డారు. కాని నాకు మాత్రం ఈసారి పత్తి వేయబుద్ధి కాలేదు. పంట వస్తే ధర వుండదు. ధరలున్నప్పుడు పంట రాదు. అందుకే పెద్దలన్నారు పత్తి తెల్లపాము లాంటిదని, దాని కాటుకు తిరుగుండదని.

ఆ రోజు పొద్దున్నే మా ఇంటికి వీరారెడ్డి వచ్చాడు. ఆయన వ్యవసాయంలో మంచి అనుభవమున్న మధ్యతరగతి రైతు. "రవీ! చంద్రయ్యకు నువ్వు రాసిచ్చిన రకం విత్తనాన్నే మనూళ్లో చాలామందిమి తెచ్చుకున్నాము. అయితే నేసి పదిరోజులవుతున్నా పూర్తిగా మొలకెత్తలేదు. ఏం పాట్టిందో నువ్వొచ్చి చూస్తావా?" అనడిగాడు.

నాకాయన చెప్పింది విని చాలా ఆశ్చర్యమేసింది. లేటెస్ట్ హైబ్రిడ్ వెరైటీ పేరు వ్రాసిచ్చాను. అది మొలకెత్తకపోవడమంటే నమ్మశక్యం కాలేదు. వెళ్లి చూశాను. అందరి పొలాలూ అలానే వున్నాయి. అందరూ ఒకే చోట విత్తనాన్ని తెచ్చారట. ఆలోచించాను. బాగా ఆలోచించిన మీదట విషయం అవగతమైంది. సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్లు, సీడ్ మర్చెంట్సు కుమ్మక్కై గిరాకీ పెరుగుతున్న ఆ హైబ్రిడ్ సీడ్‌లో సగం పుచ్చిన విత్తనాలు కలిపి ఎక్కువ రేటుతో అమాయకులైన ఈ రైతుల కంటగట్టారు.

కొందరు ఆ పంటను చెడగొట్టి, మళ్ళీ పంట వేసుకోవడానికుపక్రమించారు. అయితే మళ్లీ పంటకు డబ్బులు పెట్టలేని చంద్రయ్యలాంటివాళ్ళు మాత్రం వున్న సగం పంటతోనే తృప్తిపడ్డారు. ఉన్నంతలో మొక్కలు బాగానే పెరుగుతున్నాయి. ప్రాప్తం వున్నంత వరకు అందుతుందని చంద్రయ్య సంబరపడేవాడు. రెండేళ్లుగా తీర్చలేకపోతున్న అప్పులను ఆ సంవత్సరం తీర్చగలనని చంద్రయ్య నాతో ఎన్నోసార్లు చెప్పేవాడు. అతడూ, అతని కుటుంబం పొద్దుట్నుంచి నిద్రపోయే దాకా ఆ పొలంలోనే రెక్కలు ముక్కలు చేసుకునేవారు.

నేను కూడా అప్పుడప్పుడు వెళ్లి చంద్రయ్య పొలాన్ని చూసేవాణ్ణి. పంట పూత బాగా పట్టింది.

కాని అంతలోనే...

చంద్రయ్య కలలను హరించే మహమ్మారిలా... మా ప్రాంతాన్ని కబళించడానికొచ్చిన పెను తుఫానులా... పత్తి వేసే రైతులకు ఆగర్భ శత్రువుగా పరిణమించిన తెల్లదోమ రానే వచ్చింది. పూత, పిందె అర్థాయుష్షులోనే రాలిపోతున్నాయి. పవర్‌ఫుల్ మందులు వ్రాసిచ్చాను. పెళ్లాం మెళ్ళో తాళిబొట్టు తాకట్టుపెట్టి మరీ అప్పుతెచ్చి మందులు కొనుక్కొచ్చి కొట్టాడు.

వారం తర్వాత ఎలా వుందోనని చంద్రయ్య పొలం వైపు వెళ్లాను. ఇంతకుముందు కళకళలాడుతూ నిండు లక్ష్మిలా కనబడ్డ ప్రత్తిచేను మానభంగానికి గురైన ఆడపడుచులా కళావిహీనంగా కనబడింది. నాకెందుకో గుండె పిండినట్లైంది. కనీసం మళ్లీ వచ్చే పూతనైనా నిలబెట్టాలన్న ఉద్దేశంతో, నేనే డబ్బులిచ్చి ఇంకా ఖరీదైన, పవర్‌ఫుల్ పెస్టిసైడ్స్ తెచ్చి కొట్టమన్నాను. ఈసారి కొంచెం ఫలితం కనబడింది. గుడ్డి కంటే మెల్ల మేలన్నట్టు ఊరికే పోకుండా కాస్త దిగుబడి రావచ్చు.

అంతలోనే అశనిపాతంలా...

పాపం చేయడంలో మనుషులకేమాత్రం తీసిపోమన్నట్టు అకాలంగా విజృంభించాయి గాలి, వాన దేవుళ్లు. మరుసటిరోజు పొలంవైపు వెళితే-శత్రువులు కొల్లగొట్టిన సామ్రాజ్యంలా వుంది. పంటలన్నీ తమ ఉనికినే కోల్పోయి వెంకిరిగాయి.

ఆ రోజు రాత్రి చంద్రయ్యను చూస్తుంటే గుండె తరుక్కుపోయింది. ఒక్క పయాపైస పంట లేకుండా తాను చేసిన అప్పులన్నీ ఎలా తీర్చాలన్నాడు. తాను, పెళ్ళాం, పిల్లలు ఏం తిని బతకాలన్నాడు. తమకే దేవుడు మేలు చేస్తాడన్నాడు.

గవర్నమెంటు పంటలకు నష్టపరిహారం చెల్లిస్తుందిలే అని చెప్పాను.

"ఇంతకు ముందు కూడా ఇలా చాలాసార్లు చెప్పారు బాబూ! కాని మనూళ్లో ఏ రైతూ యింతవరకు గవర్నమెంటోళ్ల డబ్బు మొగం చూడలేదు. అవన్నీ పైవాళ్లే తింటారు" బాధగా చెప్పాడు చంద్రయ్య.

ఆ విషయం నాకూ తెలుసు. అందుకే మౌనంగా వుండిపోయాను.

ఆ రాత్రి నాకెంతకూ నిద్రపట్టలేదు. ఒకటే ఆలోచనలు. రైతునుద్ధరించేదెవ్వరు? ఈ వ్యవసాయ ప్రధానదేశంలో ఓటమి రైతు జన్మహక్కులా మిగిలిపోయింది. అగ్రికల్చర్‌లో రీసెర్చి చేసి డిగ్రీలు సంపాదించిన సైంటిస్టులూ, రైతే రాజని మొత్తుకునే రాజకీయ నాయకులు... వీళ్ళెవరూ ప్రాక్టికల్‌గా రైతు కష్టాలను పరిశీలించడంలేదు. వారి వారి పర్సనల్ డెవలప్‌మెంట్‌కు రైతునో నిచ్చెనలా వాడుకుని వదిలేస్తున్నారు. దేశానికి వెన్నెముకగా అభివర్ణించబడిన రైతు వెన్ను విరిగి

మూలంబడుతుంటే ఎవడూ పట్టించుకోడేం? ఎక్కడి కెళ్లినా రైతుకు నిరాదరణే. ఏదో చెయ్యాలి... ఏం చెయ్యాలి? ఈ ఆలోచనలతో తెల్లవారుఝాము ఎప్పుడో నిద్రపట్టింది.

పొద్దున లేవగానే మా పక్కింటి రాముడు చెప్పిన విషయం విని కొయ్యబారిపోయాను.

"చంద్రయ్య ఇంటిల్లిపాదీ పురుగుల మందు తాగి చచ్చిపోయారంట"

నా గుండెకుంపట్లో ఆలోచనలు రగులుకుంటున్నాయి.

'ఓ రైతన్నా! నీ కన్నీళ్లు తుడిచే చేతులే కరువై, నీలో నీవు కుమిలి కుమిలి నిస్సహాయంగా నీకై నువ్వే నీ జీవితాంకానికి మధ్యలోనే తెర దించుకున్నావా? తమకు చీమ కుట్టినంత కూడా నష్టం జరగకముందే సమ్మెలకు దిగే ఉద్యోగుల్లా, కార్మికుల్లా, లాయర్లలా నీకు జరిగే అన్యాయానికి నువ్వెవ్వరినీ నిందించవు. నువ్వో సాధు జంతువు లాంటివాడివి. ఇంక ఇలా కుదరదన్నా! 'అలుగుటయే ఎరుంగని అజాతశత్రువే అలిగిన నాడు సాగరములన్నియు నేకము గాకపోవు...' అన్నట్టు నువ్వు విజృంభించిననాడు నిన్ను వంచిస్తున్న రాజకీయ నాయకుల, వ్యాపారస్తుల, ఉద్యోగుల పునాదులే కదులుతాయి. భారత మాతకు 'గుండె' నైన నువ్వే నిర్జీవమైననాడు దేశమే లేదన్నా!'

ఆలోచనల నుంచి తేరుకోకుండానే పేపరు తీశాను. నా ఊహలకు ఊపిరి పోస్తూ పేపర్ తీయగానే మొదటి పేజీలోనే హెడ్‌లైన్స్ కనబడ్డాయి.

"మీరట్‌లో ఉధృతమైన రైతు ఉద్యమం." **

# Vadlamudi brothers win state tennis title

ROHESTER — Prem and Vijay Vadlamudi of New Hartford won the New York State Public High School Tennis Championships yesterday with a 6-3, 4-6, 6-3 upset over the top-seeded team of Jeff Pauline and Luis Gurri of Cicero-North Syracuse.

Prem, a sophomore, and brother Vijay, a junior, beame the first team from Section III to win the state doubles championship.

"We never anticipated going that far," Vijay Vadlamudi said. "We were unseeded, so nobody noticed us. We got a great draw, and we just stole it."

The Vadlamudis got to yesterday's finals with a 7-6 (7-3), 4-6, 6-4 triumph over Mamaroneck's John Steffan and Mike Daum of Section I. In Friday's play, the Vadlamudis did not lose a set in their three matches.

It was the second straight win over



PREM VADLAMUDI



VIJAY VADLAMUDI

Pauline and Gurri for the Vadlamudis, having beaten them in the Section III, Class A finals, 1-6, 6-2, 6-4, on June 2. Pauline and Gurri had been the Section III, Class A champions in both 1986 and 1987 and were runners-up in the state tournament last year.

When it turned out the Vadlamudis would face Pauline and Gurri again in yesterday's finals, the Vadlamudis had to look back only nine days for a boost in confidence.

"We remembered when we beat them before, and we knew we could do it again," Vijay said. "We were surprised we were able to take a set off them the first time we played."

As an unseeded team, there was little pressure, Vijay said.

"When we reached the semifinals, our coach (Tim Leonard) told us to just go out and play, that we'd already done our job by just getting to where we were."

The performances of the Vadlamudis and Pauline and Gurri powered Section III to a second-place finish in the sectional results. Section I finished first with 50 points, 10 points ahead of Section III, with Section V coming in third with 38 points.

TFAS CONGRATULATES OUR TELUGUS FOR THEIR EXCELLENCE IN EVERY FIELD

KR

భార్య : ఏమండీ, మన అమ్మాయికి చూపిన రాఘవరావుగారి సంబంధం వున్నవాళ్లేనా?

భర్త : పెళ్లికొడుకు తండ్రికి లక్ష రూపాయల ఖరీదు చేసే ఇల్లు వుంది- తాకట్టులో.

—ఎం. వీరేశ్వరరావు. అమలాపురం


IATA

**With Best Compliments From**

"For a fare deal ........" dial

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514

New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

For more information please call:
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

# ఇల్లాలి ముచ్చట్లు

మేం ఢిల్లీలో వున్నప్పుడు 'మా వూరు బెజవాడ' అని చెబితే — మీరంతా కమ్యూనిస్టులు బాబోయ్ అని మమ్మల్ని చూసి హిందుస్థానీవాళ్ళు బెదిరిపోయేవాళ్ళు. నెంబర్ టెన్ బారాకంబా రోడ్‌కి గాని, విండ్సర్ ప్లేస్‌కి గాని వస్తే యిక మావారి వెంట గూఢచారి పోలీసులు వెంబడించేవాళ్ళు. బెజవాడ పేరు చెబితే వార్తలో హడల్ అంటే హడల్! బెజవాడ రైల్ స్టేషన్‌కెళ్ళే దారిలో ఏలూరు కాలవ లాకులకు పెడగా నాపరాళ్ళు, రోళ్ళు, రుబ్బురోళ్ళు, తిరగళ్ళు అమ్మే చోటు వుండేది. ఇప్పటికీ ఆ చోట్లో రాతి వస్తువులు అమ్ముతారు. అక్కడ మేం చిన్న చిన్న రోళ్ళు, తిరగళ్ళు కొని పరుపు చుట్టల్లో చుట్టి రైల్లో సీట్లకింద పెట్టి ఢిల్లీ తీసుకుపోయి తెలుగు ఫ్రెండ్స్‌కి తెలుగు రుబ్బురోళ్ళు, తెలుగు తిరగళ్ళు ఫ్రీగా ప్రెజెంట్ చేసేవాళ్ళం. ఒక్క రుబ్బు రోళ్ళేనా, ఆవకాయ జాడీలు, మాగాయ తొక్కుడు పచ్చళ్ళు, బంగినపల్లి మామిడిపళ్ళు, చెరుకురసాల బుట్టలకు బుట్టలు మోసుకుపోయేవాళ్ళం! కేవలం పళ్ళే కాదు. బెజవాడ మంచి గుంటూరు గోంగూర, కొరివి కారం, చింతకాయ పచ్చడి, వక్క దోసకాయలు, బత్తాయిలు, నారింజకాయలు తీసుకెళ్ళే వాళ్ళం. అరవ్వాళ్ళు విబూదిపళ్ళు, సాంబారు పొడుం తెచ్చుకునే వాళ్ళు. రైలు బెజవాడ వస్తుందంటే ఎంత హుషారుగా వుంటుందో, సెలవులయిపోయి బెజవాడ వదలాలంటే రైలు [illegible]ందుకీ, మనస్సు వెనక్కి పరుగెత్తేది. బెజవాడంటే సంతోషం, బెజవాడంటే సరదా, బెజవాడంటే కొండలు, బెజవాడంటే ఎండలు, బెజవాడంటే ఎర్రజెండా, బెజవాడంటే విశ్వనాథ.

ఆ రోజుల్లో రేడియో స్టేషన్ లేదు, సిటీబస్సులు లేవు. ఇన్ని కార్లూ లేవు. మా మూరి బావకు అక్షరాభ్యాసం చేసినప్పుడు, మండూరి వెంకటరెడ్డిగారి గుర్రపు సార్టులో వూరేగింపుగా స్కూలుకు తీసుకెళ్ళారు.

మా బెజవాడత్తయ్యగారు చెప్తుండేవారు నవ్వుతూ — మా వారికి చిన్నప్పుడు పోలీసు అంటే చాలా భయంట. నీళ్ళు పోసి చక్కా తల దువ్వి చొక్కా వేసి బూట్లు మేజోళ్ళు తొడిగి కొత్తా వారింట్లో గుమ్మం ముందు కూచోపెడితే, ఎదురుగా ఏలూరు రోడ్ సెంటర్లో పోలీసు కనపడగానే భయపడిపోయి గుమ్మంమీంచి దొర్లి కింద ప్రవహిస్తున్న మురుగు కాలవలో పడిపోయి ఒళ్ళు బట్టలూ అన్నీ మురికి చేసుకుని అమ్మా—అమ్మా అని ఏడిస్తే — పిల్లాడి ఏడుపు విని మా అత్తయ్యగారు వచ్చి మళ్ళీ తలంటి నీళ్ళు పోసి మళ్ళీ ఒసిగ్గా ముస్తాబు చేసేవారట. దొరబాబులా ముస్తాబుచేసి పంపిస్తే బురదలో పడి పోవటం, మట్టిలో ఆడటం, మోకాళ్ళకూ మోచేతులకూ దెబ్బలు తగుల్చుకోవడం- యిలా వుండేదట శ్రీవారి బాల్యం.

ఫిబ్రవరిలో కాబోలు ఏటా రథసప్తమికి రథోత్సవం జరిగేది. ఆ రథోత్సవంలో ముఖ్యంగా అరటిపళ్ళు దేవుడిమీదకు, పూజారి గుండుమీద తగిలేలా జనం విసురుతూ వుండేవారు. ఆ జనంలో ఎంత ఉత్సాహం

## బెజవాడ వింతలు

ఎంత సరదా—కార్తీక మాసంలో తెల్లారే లేచి జట్కా బండి మీద టకటకా కృష్ణ స్నానానికి వెళ్ళేవాళ్ళం. ఆ చలిలో కృష్ణలోకి దిగంగానే ముందు చలిచలిగా వున్నా తరువాత తల్లి కడుపులోలా వెచ్చగా వుండేది. నీళ్ళ లోంచి బయటకు రాబుద్ధి పుట్టేదే కాదు. నీళ్ళమీద వెండి మబ్బుల్ని ఏకినట్లు పొగమంచు—ఆ పొగమంచు తెరల్లోంచి జనం నదిలోకి వదిలిన దీపాలు దీపాలు దీపాలు కార్తీక దీపాలు! ఆ దీపాల వెలుగంతా నింపుకున్న కళ్ళతో యిళ్ళకు మళ్ళేవాళ్ళం. ఆ రోజుల్లో మా యింటికెవరొచ్చినా, యిప్పటికీ కృష్ణస్నానం ముందూ, తర్వాత దుర్గ గుడికీ, సాయంత్రం కళామందిరానికో సరస్వతి టాకీసుకో మళ్ళీ టకటకా జట్కామీద సినిమాకి వెళ్ళాల్సిందే.

మొగల్రాజపురం కొండ గురించి మావారిలా చెప్పేవారు—విశాఖపట్నం — ఎ.వి.ఎన్. కాలేజీలో క్లాసులో కూర్చుంటే సముద్రం కనిపించినట్లు యస్.ఆర్.ఆర్. కాలేజీలో క్లాసులో కూచుంటే ప్రతి కిటికీ ఒక లాండ్ స్కేప్ పెయింటింగులా ప్రకృతి దృశ్యంతో గొప్పగా వుండేదిట. అంతేగాక క్లాసు కిటికీల్లోంచి మొగల్రాజపురం కొండ సలకరిస్తూ వున్నట్లు కనిపించేదిట. సాలు మానేసి ఆ కొండ ఎక్కి దిగడం చాతకాక కాళ్ళు దడదడలాడగా ఉసూరు మంటూ యింటి కొచ్చి మూడ్రోజులదాకా నిద్రే నిద్ర. అలాంటి కొండని మనిషి దొలిచేస్తుంటే ఏది దుర్మార్గానికి అంతులేదుకదా అని ముక్కు మీద వేలేసు కుంటాం. ఇప్పుడయితే కొండమట్టూ వూరు మొలిచింది గాని అప్పుడు అటు ఎవరూ వెళ్ళేవారేకాదు, పైగా దొంగల భయం. ఇప్పుడు కొండమీదకు ఎక్కేసాయి యిళ్ళు. జబర్దస్తీని ఆక్రమించేసి మునిసిపాలిటీ గుమస్తాకి లంచాలిచ్చేసి పట్టా రాయించుకోకుండానే పమ్మలు కట్టేసేవాళ్ళు. రైవస్ కాలవమీద, మరే కాలవమీద కూడా ఒకటో అరో తప్ప—యిప్పుడున్నన్ని వంతెనలుండేవా? లేవు?

మావాళ్ళని కూరలు తెమ్మని మా అత్తయ్యగారు కాళేశ్వరరావు మార్కెట్టుకి పంపిస్తే కూరలు కొని అందులో సావలా బేడా కమీషను కొట్టేస్తూ వుండేవారట. ఓ వయసులో స్టూడెంట్ కుర్రాళ్ళంతా యిల్లాగే మదర్స్ దగ్గర చిల్లర కమీషన్లు కొట్టేస్తూ వుంటార్ట. అది వాళ్ళ జన్మహక్కుట.

శ్రీరామనవమికి గాని, వినాయకచవితికిగాని, దసరాలకుగాని చలువ పందిళ్ళు వేస్తే వూరంతా పండుగ చేసుకున్నట్లు ఎంతో సరదాగా వుండేది. ఆ సందర్భంలో హరికథలూ, నాటకాలూ, ఉపన్యాసాలూ, భజనలూ, కూచిపూడి వారి నాటకాలూ, నృత్య కార్యక్రమాలూ జరిగేవి. ఇప్పుడవన్నీ మాయమైనాయి ఒక్క దసరా వేషాలు తప్ప. ఆ తాటాకు పందిళ్ళలోంచి నడుస్తుంటే మావిడాకు తోరణాలు పసుపు కుంకుమార్చనల వాసనలతో ఎంతో మంగళప్రదంగా తోచేది. ఇప్పుడవన్నీ లేవు. పాటకచేరీలు అసలే లేవు. రికార్డ్ డాన్సులు, లవుడ్ స్పీకర్లతో సినిమా యాక్టర్ల డైలాగులు, వీడియో సినిమాలు, సినిమాలే సినిమాలు. అప్పుడు మగపిల్లలు పెద్దవాళ్ళు కూడా చక్కగా నుదుటను బొట్టు పెట్టుకునేవాళ్ళు. ఇప్పుడన్నీ తేభ్యం మొహాలే— రామనవమి పందిళ్ళలో కనిపించకుండా ఆంజనేయస్వామి తిరుగుతూ వుంటాడని హరిదాసుగారు చెబితే నమ్మేవాళ్ళం.

అసలు బెజవాడకు ఒక గొప్ప చమత్కారం వుంది. ఈ వూరు ఒక పక్క నుంచి చూస్తే పల్లెటూర్లాగా వుంటుంది. మరో వైపు నుంచి చూస్తే సిటీ లక్షణాలూ కనిపిస్తాయి. పట్నం ముస్తాబులు చేసుకున్న పల్లెటూరి అమ్మాయిలా వుంటుంది. ఈ వూరి వీథుల్లో కారాకిళ్ళీ వేసుకుని స్నేహితుల్తో విశ్వనాథ సత్యనారాయణగారు నడిచేవారు. తెల్ల చొక్కా తెల్ల లుంగీ కట్టుకుని చేతికి మల్లెపూలు చుట్టుకుని రైవస్ కాలువ వంతెన క్రాసు చేసేవారు గుడిపాటి వెంకటాచలంగారు. ఈ బెజవాడ యస్.ఆర్.ఆర్. కాలేజీలోనే విశ్వనాథ వారి స్టూడెంట్‌నని చెప్పుకుని ఆయన విగ్రహం టాంక్ బండ్ మీద పెట్టకుండా జాగ్రత్తపడిన యన్.టి.ఆర్. ఇంటర్మీడియటు చదువుకుని మొదటిసారి వేషం కట్టిందీమా. ఇంతెందుకు మనం మరువలేని దేవదాసు అక్కినేనివారు కూడా తమ సినిమాల్లోకి వెళ్ళడానికి బెజవాడ స్టేషన్ కారణమని గట్టిగా చెప్పారు. ఘంటసాల బలరామయ్యగారు యీ అబ్బాయిని చూసి సినిమాకు పనికొస్తాడని అనుకున్నది బెజవాడ స్టేషన్లోనే కదా!

ఇలాటి బెజవాడ వింతలు ఎన్నో?

పురాణం సీత


# You have a friend



FOR YOUR EVERY BANKING NEED

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## వార్తలు:

1. జూలై 24వ తేదీన న్యూజెర్సీలో COLONIAL PARK, SOMERSET లో మన సమితి వనవిహార కార్యక్రమము జరిగింది. ప్రొద్దున వర్షము వచ్చే సూచనలున్నా మధ్యాహ్నానికి సూర్యరశ్మి రావడం వల్ల వచ్చిన వారు చక్కగా ఆనందించారు. ఆ రోజున ప్రత్యేకముగా ఆంధ్ర ప్రదేశ్ నుండి శ్రీ వంశీ రామరాజుగారు, సంఖ్యా శాస్త్ర ప్రవీణులు శ్రీ దైవజ్ఞ శర్మ గారు అరుదెంచారు. రామరాజుగారు మన తెలుగు జ్యోతికి 1986 వంశీప్రియ ఉత్తమ సాంస్కృతిక పత్రిక అవార్డును మన సంస్థ కార్యదర్శి డా. రాజారావు గారికి ఇచ్చారు. మన సంస్థ వంశీ సంస్థల ఉండే శాశ్వత సంబంధ బాంధవ్యములు పాఠకులకు విదితమే. ఆ తరువాత శ్రీ శర్మ గారు ఆశీర్వచనములు తెలుపుతూ ఆహూతులకు సంఖ్యా శాస్త్రములలో కుతూహలము రేకెత్తించి పలువురికి భవిష్యత్తు విశేషములను తెలిపారు. ఆ తరువాత డా. M.D.N. రావు గారు BINGO ఆటలను నిర్వహించారు. వనవిహార కార్యక్రమము మన సమితి ట్రస్టీ శ్రీ కృష్ణ వేమూరి ఆధ్వర్యములో జరిగింది.

---

2\.
మన సమితి అధ్యక్షులు శ్రీ రామకృష్ణ చలికొండ, శాశ్వత సభ్యులు శ్రీ దుర్గాప్రసాద్ చలికొండ, (శ్రీమతి సీతాలక్ష్మి ముళ్ళా) గారల పితామహులు శ్రీ చలికొండ అప్పారావు గారు జూలై 7వ తేదీన కాకినాడలో పరమపదించారని తెలుపుటకు చింతిస్తున్నాము. వారు ఆంధ్రప్రదేశ్‌లోనూ, కేంద్రంలోనూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌లో వివిధ ఆఫీసరు పదవులు నిర్వహించి ముప్పై సంవత్సరముల తరువాత పదవీ విరమణ చేశారు. ఆయనకు లలితకళలన్నా, మన సంస్కృతి సంప్రదాయములన్నా ఎంతో మక్కువ. అందుకే వారి కుటుంబ సభ్యులంతా కళాప్రవేశమున్నవారే. ఆయనకూడా పెక్కు గేయములను రచించారు. మన తెలుగు జ్యోతిలో ప్రచురింపబడ్డాయి కూడా. మన సమితన్నా మన కార్యక్రమములన్నా ఎంతో అభిమానం. తెలుగు కళాసమితి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సంతాపములు తెలుపుచున్నది . . . . . . . . . . . . కే.ర.

---

3\. A **WORLD SANSKRIT CONFERNCE** is being held in January, 1989 at Hyderabad, India. The purpose is to develop ways and means to promote, propagate and strengthen this rich, ancient and prolific language. There is a delegate fee of $100 which includes registration, lunch and dinner for two days of the conference. Articles are invited for the souvenir to be published. A $20 contribution for the success of the conference will bring you the souvenir. Checks in the name of the conference could be sent to Mr. Y. Bharadwaj, 12-13-414/11, Sl.No.1 Taranaka, Secunderabad - 500 017. India or MR. VARADA RAJ TEKAL, 96 DORCHESTER CIRCLE Marlton, NJ 08053, (609) 985-0879

---

3\. A **SCHOOL FOPR THE HANDICAPPED** is being established in Hyderabad, India through an exclusive donation of over $200,000 by a TFAS life member and well-wisher. This school is being managed by Mr. Vamsee Ramaraju. TFAS congratulates the donor, organizers and trustees of the school for their efforts in promoting this noble cause. Further information will be provided to the membership as and when they are available.

---

**TFAS WISHES SUCCESS TO ALL YOUTH ENTERING COLLEGE AND OTHER PROFESSIONAL CAREERS.**

---

**శ్రీ వేదాల రంగాచార్య స్వామి**, పురోహితులు, జమైకా న్యూయార్క్: PHONE: (718) 380-7950 (OR) 718-762-7173
వీరు హిందూ సాంప్రదాయమునకు సంబంధించిన దైవిక, మానుషికములైన పూజలు చేయించగలరు. శైవ, విష్ణు సంప్రదాయములననుసరించిన పూజాపద్ధతులు, హోమములు, కళ్యాణములు, అన్నప్రాశన, అక్షరాభ్యాసము మొదలైన మానుషిక పూజలు, దైవిక హోమములు, సకల పారాయణములు, చతుర్వేదోపనిషత్పారాయణములు, స్త్రీలకు సంబంధించిన సకల నోములు, వైష్ణవమునకు సంబంధించిన సమాశ్రయణము, చక్రాంకితములు, శైవ, వైష్ణవములకు సంబంధించిన మహామంత్రములు, యంత్రములు, లక్షవత్తులను, వాస్తు శాస్త్ర జ్యోతిష్యము, నాడీ శాస్త్రములు, సమస్యా పరిష్కారములు, ఉద్యోగ, వ్యాపార, సంసార, వివాహ, సంతానములను గూర్చిన విషయములు, ఇండ్లలోని దోషములు తొలగిపోవుటకు మత్స్య యంత్ర ప్రతిష్ఠానము, శ్రీ వ్రత పూజలు మొదలైనవెన్నో చేయించగలరు. శాస్త్రానుసారముగా పూజలు చేయించుట వీరి ప్రత్యేకత. వలయు వారు వారిని పై నెంబర్లలో సంప్రదించవచ్చును.

The two largest circulated weeklies: **UDAYAM & SIVARANJANI (film weekly)** are available by air mail every week at $100 a year for both the magazines. They will be mailed direct to your home everyweek from Hyderabad, India. Please mail the check to IPTX, 1 Woodlake Dr. Piscataway, NJ 08854, (201) 463-0876

*************************************************

Darsakaratna **Dr. Dasari Narayana Rao** is producing a Telugu movie with options to produce in Hindi and other Indian languages. The story revolves around the happenings and experiences in India and the United States. 175 shares of $1000 each is being offered for 50% of the production. A minimum of 10 shares is recommended. Interested parties should contact the following company. **Please remember that this investment do not fall under the NRI schemes with foreign currency repatriable facilities.** Please contact: IPTX, 1 Woodlake Drive, Piscataway, NJ 08854. Phone: (201) 463-0876.

## HINDU AMERICAN TEMPLE AND CULTURAL CENTER

*Plans are under way to establish a permanent, traditional style Hindu Temple and Cultural Center Complex in the central region of New Jersey. This provides everybody in the area an opportunity to enjoy the religious services within close proximity and also gives us a place to promote community, cultural, spiritual and language activities for young and old. In the wake of recent attacks on the Indian Hindu Community, it is once again that time when we have to come together and work for a common cause - our survival. The Hindu Temple will certainly be a step in that direction. PLEASE DONATE GENEROUSLY YOUR TIME & MONEY FOR THIS WORTHY CAUSE. For further details call:*

*Mr. Ramakrishna Chalikonda: (201) 873-2420*
*Mr. Thirumala Raya Halemane: (201) 938-3039*

*If you would like to donate, please make the checks payable to Hindu American Temple and Cultural Center and mail to:*

***Mr. Sarat C. Puthenpura, 1207 Dahlia Court Jackson, NJ 08527.***

## DEEPAVALI TRADE FAIR

- *Promote your products (Jewellery, clothes, pickles, spices, services etc.) through Deepavali Trade Fair!!!!*
- *Set up a booth, publicize and win the Telugu masses during the Grand Gala Deepavali Celebrations!*

*Special Attractions!!!!!!*

* *Performances with the most popular Cine Artistes and Local Talents*

** *A Raffle draw and Win Big Money!!!!*

***For Further information regarding the Organization of these Special Events or if you want to set up a booth in the Trade Fair: Please Contact:***
***DR. M.D.N. RAO, (201) 627-8245/8491***
***BEFORE 31ST AUGUST, 1988.***

దీపావళి నాటి 'ట్రేడ్ ఫేర్'లో పాల్గొనండి. జయప్రదం గావించండి. మీ స్నేహితులకు చెప్పండి!!

---

Corrections: Certain errors occured in the answers to the 20 questions of July, 1988. We regret the errors. Ed.

A.6: The tricolor flag was first born in the All India Congress Committee Convention held in Vijayawada in 1912.

A.11: There are 11 Universities in A.P.: 1. Andhra, Waltair; 2. Osmania, Hyderabad; 3. Sri Venkateswar, Tirupati; 4. Sri Krishna Devaraya, Anantapur; 5. Nagarjuna, Guntur; 6. Kakatiya, Warangal; 7. Jawaharlal Nehru Technological, Hyderabad; 8. Padmavathi Mahila, Tirupati; 9. Andhra Pradesh Open, Hyderabad; 10. Telugu, Hyderabad; 11. University of Health Sciences, Vijayawada. The last two have not been recognized by UGC yet.)

A.15: 5, Secunderabad, Guntur, Renigunta, Tirupati and Guntakal.

---


BANK OF BARODA

# We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Member FDIC

SSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSS



CHILDREN'S COMPETITIONS *****CHILDREN'S COMPETITIONS*****CHILDREN'S COMPETITIONS*********

"HEY! TELUGU CHILDREN!!!!! COME ON AND EXPLORE YOUR TALENTS! WIN ATTRACTIVE PRIZES!!!!!!"

*TELUGU FINE ARTS SOCIETY PROUDLY ANNOUNCES THE FOLLOWING COMPETITIONS FOR THE CHILDREN*

# Short Stories & Cartoon Competitions

RULES:

- Children must be under 18 years of age. (Different prizes for different age groups)
- Stories must be original and should be related to the life of Indians in India and Abroad.
- Story could be written in English or Telugu limited to Four ($8\frac{1}{2}$"x11" typed on one side double spacing only) pages with a maximum of 1000 words. This applies to Telugu too.
- Cartoons should be non-political and original and drawn using black ink or a charcoal pencil.
- Entrees can be more than one with no limit on number of entrees per person. Entrees should contain a statement that they are original and not copied from anywhere.
- **All entrees should be sent to the Editor, Telugu Jyothi, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854, on or before 31st August, 1988 and should be attested by the parents indicating the child's age and their willingness for the child's participation in the short story/cartoon competition.**
- All rights are reserved by the editorial committee of "Telugu Jyothi" and the winners will receive attractive prizes during the Deepavali Celebrations of 1988.

for further information, please contact: DR. M.D.N. RAO, (201) 627-8245/8491 OR
MRS. INDIRA KOLLI, (914) 357-1196

SSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSSS



**Poems of Ms. LAKSHMI R. VADLAMUDI**
West Bloomfied, MI. 12 Yrs.)

**BOOK WORM**

Everytime I look
Her head's stuck in a book
Without so much as a care
She reads about a silly bear
She is a bookwor, I tell you, bookworm.

**FRIEND**

Searching, searching
For that certain person to be my friend
Will my search ever end?
My search for a friend
Will they be a he or she?
Well, all I know is that, they will be
As nice as can be to me.

**BIG FAT JOE**

Big fat Joe, big fat Joe
I hear he has an extra toe
He ate too much that he grew another toe
Big fat Joe, Big fat Joe
I hear, he has an extra toe.

**A FINGER**

A finger
Is a telephone dialer
A doorbell ringer
Pulls open a metal filler
That holds a pencil
Traces a design on a stencil. (Contd.)

Letter to the Editor:

Dear Editor,
As a college student going to school far away, I don't get much of a chance to see my friends here. There is hardly any functions during the summer especially since many Indian kids as well as parents to to India. I would like to propose that TFAS have some sort of get-together for the youth as well as parents. Not just for TFAS members but for everyone. If it could be arranged before or after New Year's most people should be available to come. It would be a good time to exchange news and see old faces. If you need help organizing it, I would like to help. Thanks for considering the idea.

... Bhavani Madhav Rao
Flushing, NY 11355

**Comment from the President, TFAS.**

**One other letter by Sapan Polepalle expanding on his ideas published in July issue of Telugu Jyothi has been received by the TFAS executive committee. We are at present discussing the implementation of the ideas. In the meantime, we encourage Mr. Madhav Rao to get in touch with Mr. Sapan Polepalle (201) 264-7422 and come up with a program........President, TFAS**

ఎన్నికలలో పనిచేస్తున్న ఒక సుబ్బారావు మరొక వెంకట్రావుతో ఇలాగన్నాడు. "నేను ప్రతి రిక్షా వాడికి ఒక పావలా ఎక్కువిచ్చి ఆవు దూడ గుర్తుకి వెయ్యమని చెబుతున్నాను" అన్నాడు.

"నేను పావలా తక్కువిచ్చి కాంగ్రెసుకే మీ ఓటు వెయ్యమని చెబుతున్నాను" అన్నాడు మరో పార్టీకి చెందిన వెంకట్రావు.


R.K. VIDEO DUB
PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:
**DIGITAL SYSTEM**
PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI
**R.K. VIDEO DUB, INC.**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013
WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — 1/2 Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**
**GET $5 OFF**
Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)
EXTRA COPY $15 ONLY



PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

**HINDU RELIGION**

## MAHALAKSHMI AND NARAYANA - Their Eternal Existence

Dr. Venkat Kanumalla
Pomona, NY

*In chapter 8 of Vishnu Purana, the following description of the relationship between Mahalakshmi and Nārāyana is given.*

*A great sage Maitreya asked Parāsara ( father of Vedavyasa) to explain him the ways of Mahalakshmi's association with Lord Nārāyana and Parāsara tells him: "Sri, the bride of Vishnu, is the mother of all worlds and is eternal, imperishable. In the same way as He is all-Pervading, She is also omnipresent. Vishnu is the meaning and Sri is speech. Hari is polity, (Nyāya); She is Prudence (Nīti). Vishnu is understanding; She is intellect. He is righteousness; She is devotion. Mādhava is creator; She is creation. Indira is the the Earth and Vāsudeva is the support of it. Purushottama is bliss; She is content (Santosha and Thrushti)/ He is desire and She, the wish. He is Sacrifice and She, the Sacrificial Donation (Yajna and Dakshina). Janārdhana is the oblation and She, the invocation which attends the oblation. Lakshmi is the Altar and Hari, the stake to which the sacrificial animal is tied. Sri, the fuel and Hari, the kusa grass (Ghee and Darbha). He is the personified Sāmaveda and She is the tone and tune of the Sāma chanting. Lakshmi is the prayer of oblation (Svāhā) and the Lord of the Universe, Vāsudeva is the sacrificial fire (Hutāsana). Vishnu is Sankara (Siva) and Sri si the bride of Siva (Gauri).( The exact verse is Chapter 8 - Verse 21). Kēsava is the Sun and She is the radiance of that sun. Vishnu is the tribe of the Progenitors ( ) and Padma is their bride ( ). She is the heavens and Vishnu is the sky and the extended space. The Lord of Sri si the moon and She is the unfading moon-light. She is the moving principle ( ) of the worlds and Hari is the wind. Gōvinda is the ocean and Lakshmi the the shore. Another form of Lakshmi is Indrāni (wife of Indra) and Madhusūdana is Devendra. Chakri (one having Chakra) is Yama (the God of Punishment) and his wife Dhūmōrna is Lakshmi. Sri is intelligence ( ) and Sridhara is the God of wealth, Kubēra. Kesava is varuna (the God of Oceans) and Lakshmi is his wife, Gauri. Mahalakshmi is Devasēna and the commander-in-chief of the divine army Subramanya (Kumāra, Skanda, Senāpati, Muruga) is Hari Himself. Sakti (strength or power) is Sri and Hari is the resistance. Lakshmi si Kāshta and Kāla and Hari is Nimesha and Muhūrta (both of them are very small units of time.) Sarvēshwara Hari is the ' and Lakshmi is the light. She, the mother of all universesis the creeping vine and Hari is the tree; around which she clings. She is the night and He, the day. He, the bestower of blessings, is the bridegroom, She, the lotus-throned Goddess, is the bride. All the female rivers are the Goddess and He, the male ones. Pundarīkāksha is the staff and Kamalālaya is the flag. Lakshmi si cupidity and Nārāyana, the master of all the worlds is covetousness (Thrushna and Lōbha). Govinda is love and His eternal, gentle spouse is pelasure (Rāga and Rati). Why all these many inllustrious Maitreya, in one word-among Gods, men, animals and any other species, whatever is male is that Bhagavan Hari and Lakshmi is all that is termed female and there is nothing other than they.*

శ్లో. శిలాస్థగంధ లేపశ్చ మార్జాలోచ్ఛిష్ట భోజనం ।
ప్రతిబింబే తృణంనీరే శక్రస్యాపి బ్రియంహరేత్ ॥
తా. రాతిమీద బెట్టిన గంధము పూసికొనుట, పిల్లి
తాకిన అన్నమును భుజించుట, నీళ్ళలో నీడ చూచుకొనుట
ఈ పనులు ఇంద్రునికైనను ఐశ్వర్యము పోగొట్టును.
శ్లో॥ అజోరజః ఖర రజస్తథా సమ్మార్జనీ రజః ।
స్త్రీణాం సాదరనిశ్చైవ శక్రస్యాపిశ్రియంహరేత్ ॥
తా. మేకల కాలిదువ్వ, గాడిద కాలిదువ్వ, చీపురు కట్ట
దువ్వ, స్త్రీల కాలిదువ్వ యివి పైబడి నింద్రునికైనను

**WATER -- THE WAY IT USED TO BE**

NSA BACTERIOSTATIC WATER TREATMENT UNITS

* **Costs less than 3 cents per gallon!**
* **3 year Home Warranty!**
* **Can buy on Easy Installments!**
* **Answer to cleaner and safer water!**
* **Removes Chlorine, Bad Taste, Odors!**
* **Inhibits bacterial growth within the unit!**
* **No filters change ever!**
* **Price range $49 (portable) to $539 ( Whole House)**

For Further Information and Free Brochure

Contact: **Ramesh, Cartwright & Associates
32 Hadler Drive, Somerset,
New Jersey 08873.
(201) 819-4668**

Name: ____________________

Address: ____________________

____________________

Phone: ____________________

Profession: ____________________

# "ఆకాశవాణి - హ్యూస్టన్ కథ" - డా. వంగూరి చిట్టెన్ రాజు

హ్యూస్టన్ - టెక్సస్.

ముప్ఫయి ఏళ్ళక్రితం, ఈ నెలకి, కాంతమ్మ గారు ఆరో నెల గర్భవతి. ఒక రోజు పరమేశ్వరుడు ఆవిడ కలలోకి వచ్చి, "కాంతమ్మా నీకు పుట్టబోయే అమ్మాయికి 'వాణి' అని పేరు పెట్టు" అని ఆదేశించాడు. "అదేమిటి ఈశ్వరుడు గారూ, మీ ఆవిడ పార్వతి పేరు పెట్టమని చెప్పాలి గానీ, బ్రహ్మదేవుడి పెళ్ళాం పేరు పెట్టమంటారేమిటి, ఆఁ(వటా" అని ప్రక్కనే పడుకున్న కాంతమ్మ మొగుడు, సుబ్బరాయుడు గారు తన స్టైలు పద్ధతిలో అడిగాడు. "అసలు, ఆ మాటకొస్తే మాకు అమ్మాయే పుడుతుందన్న గ్యారంటీ ఏమిటి", అని ఇంకా ఏదో అనబోతూండగా పరమేశ్వరుడు కోపంగా "నువ్వు ఆపవయ్యా, నేను నీ కలలోకి కాదుగదా వచ్చింది, మా ఆవిడతో మాట్లాడుతూంటే మధ్య నీ గోల ఏమిటి" అని కసిరాడు. "అదేమిటి, సార్, మీరు అర్ధనారీశ్వరులు కదా, మా ఆవిడ కలలోకి వస్తే, సగం నా కలలోకి కూడా వచ్చినట్టే కదా!" అని ఆర్గ్యూ చేయబోతూంటే, కాంతమ్మ, సుబ్బారాయుడు నోరు నొక్కేసి, పరమేశ్వరుడితో, "అలాగే సార్, మీ అంతటి వాడు, అంత చిన్న కోరిక కోరితే, మా నర మాత్రులం, మేం ఎవరం అడ్డుపెట్టడానికి" అని ఒప్పేసుకుంది. అయినా మనసు తీరక, "పరమేశ్వరా, మాకు అమ్మాయి పుడితే వీర వెంకట సత్య కామేశ్వర గజలక్ష్మి అనే పేరు పెడదాం అనుకున్నాం. పోనీ లెండి, అది రెండో అమ్మాయికి పెట్టుకుంటాం గానీ, ఈ పిల్లకి "వాణి" అని పేరు పెట్టమని ఆదేశించడంలో అంతరార్థం ఏమిటు!" అని మర్యాదగా, మొగుడి నోటి మీదనుంచి చెయ్యి తియ్యకుండా అడిగింది కాంతమ్మ గారు. ఈశ్వరుడు ఒక నవ్వు నవ్వి "కాంతమ్మా! మీ అమ్మాయి కారణజన్మురాలు. తను పెద్దదయి, పెళ్ళయ్యాక, విష్ణుఖండంలో, మ్లేచ్ఛ ద్వీపంలో, హ్యూస్టన్ అనే మహానగరంలో నివసించబోతోంది. ఆ నగరంలో ఆమె ప్రజావాణిగా, వార్తల సేకరణ, వార్తల ప్రసారం, గాలి నుంచి వార్తలు తయారు చేయడం, కనపడని, వినపడని విశేషాలు ఊహించి ప్రచారం చేయడం వగైరా టెలికమ్యూనికేషన్ విద్యల్లో ఆరితేరి, ఆంధ్ర ప్రజానీకానికి సేవచేయబోతోంది. తన ప్రజ్ఞ ద్వారా "ఆకాశవాణి" అని పేరు పొందుతుంది. అందుచేత నువ్వింతాక చెప్పిన ABCD గజలక్ష్మి బదులు "వాణి" అనే పేరు పెడితే, సరిగ్గా అతికినట్టుంటుంది, అని మొన్న దుర్గతో చూస్తూ పార్వతీదేవి అంటే, ఆ మాట నీకు చెప్పాలనే వచ్చాను." అని ఈశ్వరుడు కాంతమ్మ గారికి బోధ పరిచాడు. మాట్లాడ్డానికి వీలు లేని పరిస్థితిలో, పెళ్ళాం చేతిలో కుస్తీ పడుతున్న ఎటార్నీ జనరల్ సుబ్బరాయుడు కేసి కన్ను గొట్టి, ఈశ్వరుడు ఇంకొకరి కలలోకి మాయమయి పోయాడు.

క్రిందటి నెల, కాంతమ్మ గారూ, సుబ్బరాయుడు గారూ, అమెరికా అల్లుడినీ, అమ్మాయి సంసారాన్నీ ప్రత్యక్షంగా చూద్దామని హ్యూస్టన్ వచ్చినప్పుడు పై సంగతులు స్పష్టంగా జ్ఞాపకం వచ్చింది వాళ్ళకి.

ఆకాశవాణి, హ్యూస్టన్ కేంద్రం ప్రసారం శనివారం ప్రొద్దున 9 గంటలనుంచి ఆదివారం రాత్రి పది గంటల వరకు నిరాఘాటంగా సాగుతుంది. మిగతా రోజులలో ప్రత్యేక ప్రసారాలు జరుగుటాయి. నాకు మొదట్లో కొంచెం అనుమానం వుండేది గానీ, మొన్న మధ్య జరిగిన విశేషంతో ఆకాశవాణి వార్తల సేకరణ టెక్నిక్, సాధారణ అభిప్రాయాలలో అంతరార్థాలు వెదికి, కథగా తయారు చేసి, టెలిఫోన్ నాటకలు ప్రసారం చేయడం మొదలైనవి స్పష్టంగా అర్థమయ్యాయి.

శివరాం అనుకోకుండా ఇండియా వెళ్ళాడు. వాడు ఎందుకు వెళ్ళాడో వాడి పెళ్ళానికీ, నాకూ తప్ప ఇంకెవ్వరికీ తెలియదు... తెలీదు అనుకుని భ్రమపడ్డాను. వాడు వెళ్ళిన రెండ్రోజులకి ఆకాశవాణి ప్రసారం ప్రారంభమయ్యింది. మొదటి శ్రోత సుశీల, ఆదివారం ప్రొద్దున్న ముసుగు తన్ని పడుకుంటే Phone మోగింది.

"అవునూ, ఈ మధ్య నీతో మాట్లాడలేదు. ఎలా వున్నావ్?" వాణి గొంతు.

"అదేమిటి, మొన్ననేగా మా ఇంటికి వచ్చింది." అంది సుశీల.

"అవుననుకో, అందరూ వున్నారుగా, మాట్లాడడానికి కుదరలేదు, అందుకనే.. ఇంతకీ ఏమిటి విశేషాలు?"

"ప్రస్తుతానికి [illegible]... వాణీ, నిన్న రాత్రి ఇంటికొచ్చేసరికి చాలా లేటయింది" ఆవలిస్తోంది సుశీల.

"అవున్లే, దుర్గా వాళ్ళిల్లు దూరం కదా. ఒక్కర్తివే ఎలా వచ్చావు? శివరాం ఇండియా వెళ్ళాట్ట గదా."

"అదెవరు చెప్పారు నీకు, కొంపతీసి రాజుగాని చెప్పాడా?"

"అదిగో, చూశావా. రాజుకి తెలుసన్నమాట. మాటవరసకైనా చెప్పాడు కాదు."

"అయితే నీకెలా తెలుసూ."

"ఇలాంటివి ఎవర్కైనా చెప్పాలేమిటి సుశీలా, office పని మీద ఏ ఊరికైనా వెడితే weekend కు వచ్చేస్తారు కదా. శివరాం weekend లో లేడూ అంటే ఇండియా వెళ్ళాడేమోననీ."

"వాణీ, నీ తెలివితేటలు బాగానే వున్నాయి గానీ, ఆ మాట ఇంకెవ్వరికీ చెప్పకేం," దుర్గ చెప్పి వుంటుందని సుశీల అభిప్రాయం. రాజు చెప్పడని కూడా సుశీల అభిప్రాయం.

"ఎవరికైనా చెప్పడానికి నాకేం ఖర్మ. నేనేమైనా ఆలిండియా రేడియోనా. ఇంతకీ అంత రహస్యంగా శివరాం ఇండియా ఎందుకు వెళ్ళినట్టూ! ఎవరికైనా చెప్తే మా వాళ్ళకిది పట్టుకెళ్ళు, మాకు వర్కపాటి పట్టు చీర అని బావగారు తీరా.. ఇంతకీ ఎప్పుడు తిరిగి వస్తాడూ" అడిగింది వాణి.

"సరేలే, శివరాం సంగతి తెలియంది ఏముంది, సరిగ్గా రెండు వారాల్లో వస్తానని వెళ్ళాడు. నెల దాటాక వస్తే గొప్ప."

"బాగా చెప్పావు? ఈ మగాళ్ళంతా ఇంతే. మా ఆయన మరీ అన్యాయం, నాలుగు వారాల్లో వస్తానని, గట్టిగా పది రోజులైనా అవకుండానే వెనక్కి వచ్చేశారు పెద్ద కొంప మునిగి నట్టు. సర్లే. శివరాం వచ్చేలోగా ఏమన్నా కావలసి వస్తే మొహమాట పడకుండా పిలు. ఎంతయినా ఒక ప్రాంతం వాళ్ళం కదా."

అని ఫోను పెట్టేసింది వాణి. వాణిది కాకినాడ. సుశీలది గుడివాడ. ప్రసారంలో మొదటి వార్త "శివరాం ఆంధ్రా వెళ్ళాడు" అని confirm అయింది.

శుభ్రమైన నిద్ర తేపింది అని తిట్టుకుంటూ సుశీల లేచి కాలకృత్యాలు తీర్చుకుని, శివరాం ఇండియా వెళ్ళిన పని అవుతుందో లేదో అని ఆలోచిస్తూండగా మళ్ళీ ఫోను.

"ఏం సుశీలా! బాగున్నావా? నేనూ శ్యామలని." శ్యామల ఆకాశవాణి ప్రత్యేక విలేఖరి. మరియూ రిలే కేంద్రం.

"మీ ఆయన ఇండియా వెళ్ళాట్టుగా. ఏమిటో విశేషం?"

"ఎవరు చెప్పారు? రాజుగాని చెప్పాడా?"

"అయితే రాజుకి తెలుసన్నమాట."

"అంటే వాణి చెప్పిందా?"

"ఛీ, వాణికి మటుకేం తెలుసు. ఇందాక పిచ్చాపాటీ వేస్తూం

టే అనుకున్నాం అంతే. ఇంతకీ నువ్వు వెళ్ళలేదేం! పెళ్ళికి."

"పెళ్ళా, ఎవరిది?"

"శివరాం చెల్లెలి పెళ్ళట కదా."

"ఇదెవరు చెప్పారు?" సుశీలకి కోపం, ఉక్రోషం వచ్చాయి.

"ఎవరో చెప్పడం ఏమిటి. వాణీ తో ఆమధ్య నువ్వే అన్నావు శివరాం చెల్లెలికి అమెరికా సంబంధం చూస్తున్నారని."

"చూస్తున్నామని చెప్పాము గానీ, అప్పుడే సంబంధం కుదిరిపోయి పెళ్ళి అయిపోతోందని ఎలా అనుకున్నారు శ్యామలా! సుశీలకి చిరాకు వేస్తోంది. విషయం కనిపెట్టేశాక ఆ కొంచెం కోపం కూడా వచ్చింది.

"సరేలే, ఇంతకీ బంగారం ధర తగ్గిపోయింది కదా, ఒక నాలుగు coins కొంటున్నావా?" టాపిక్ అర్జంటుగా మార్చేసింది శ్యామల, సుశీల గొంతుకలో చిరాకు కనిపెట్టి.

ఈ పాటికి శివరాం చెల్లెలు పెళ్ళి వుంటుంది. క్రిందటి వారం ఇచ్చిన Cable అందిందో లేదో శ్రీనివాసరావు గారికి. శివరాం నాన్నగారు కూడా గుడివాడ నుంచి విపులంగా ఉత్తరం రాసి ఉంటారులే! ఈ సంబంధం కుదిరిపోతే బాగుండును. శివరాం బాధ్యతలన్నీ తీరిపోతాయి. పెళ్ళయ్యాక వాళ్ళు ఇక్కడికి రావడానికి నాలుగైదేళ్ళు పడుతుంది కదా! అయినా అతనికి ఇష్టం ఉంటేనేమో. రాజుకి మాత్రం ఎంత తెలుస్తుంది ఇలాంటి విషయాల్లో అని ఏవో ఆలోచనలతో, మరోపక్క చిట్టుకుంటూ బాత్ రూమ్ క్లీన్ చేస్తూంటే మళ్ళీ ఫోను మోగింది.

"హల్లో, నేను వాణిని. Congratulations. మీ ఆడపడుచు పెళ్ళట కదా వచ్చేవారం. ఇందాక మాట్లాడినప్పుడు మాటమాత్రం అనలేదేం"

"అటా లేదూ, ఇటూ లేదు. కొడుకుపేరు సోమలింగంట. ఇదో సంబంధం కుదర లేదు. ఏమీ లేదు..." సుశీల గొంతుక ఉక్రోషం దాచలేకపోయింది.

"నువ్వు మరీనూ, సంబంధం కుదరకపోతే, ఇండియా ఎందుకు వెడతాడూ. మొన్ననేగా శివరాం CITIZENSHIP కూడా తీసుకున్నాడు. Sponsor చేస్తాడన్న మాట క్రొత్త బావగారిని...." వాణీ ఇంకా ఏదో అంటోంది...

"సర్లే వాణీ. కొంటే గాడు నిద్ర లేచి వస్తున్నాడు. మళ్ళీ మాట్లాడుకుందాం" అని టక్కున Phone పెట్టేసింది సుశీల. ఎనిమిదేళ్ళ కొంటే నిద్ర లేచి, ప్రక్కింటి డేవిడ్ తో ఆడుకోడానికి వెళ్ళి ఉంటుంది.

నేను అప్పుడే స్నానం చేసి, Coffee Microwave లో పెడుతూ ఉండగా మామయ్య గారు సుమ్మాడి లాగా మొహం పెట్టి, "అబ్బాయ్, రాజూ, నీతో ఒక ముఖ్య విషయం చెప్పాలయ్యా" అన్నారు. మా అత్తగారికీ, మామగారికీ ఇక్కడికి వచ్చిన వారం రోజుల్లో నీ సంగతి తెలిసిపోయి, కావడానికి నువ్వు అమెరికా అల్లుడివేగానీ, ఉత్తి సున్నావయ్యా" అని చెప్పదలుచుకున్నారేమో అని నేను అనుకుంటూంటే,

"అవున్నాయనా, మువ్వాయి ఏళ్ళ క్రితం, ఈ వేళకి మా అత్తగారు ఆరో నెల గర్భవతి. ఒకరోజు పరమేశ్వరుడు ఆవిడ కలలోకి వచ్చి.... అని ఇంకా ఏదో మామగారు అంటూంటేగా, ....

"ఏమండీ మీకేమన్నా బుద్ధి ఉందా. శివరాం ఇండియా వెళ్ళాడని మీకు తెలిసి కూడా నాతో ..." అంటూ వాణీ రేడియో కేంద్రం, అంటే మా Master Bedroom నుంచి యుద్ధానికి సిద్ధమయింది. నేను అర్జంటుగా నా కాఫీ పట్టుకుని ప్రపంచంలో Privacy వున్న ఒకే ఒక్క చోటు, అదే మా Bathroom లోకి పరుగెత్తాను. చెల్లూరు శ్రీనివాసరావ్ కొడుకూ, నేనూ చిన్నప్పట్నుంచీ కలిసి చదువుకున్నాం. వాడు డాక్టరు నేను.. ఆకాశవాణీ మొగుర్నే.


# Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

## RAMALAKSHMI YERRAMILLI M.D.

*****************************************

VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ

*****************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

RAO S. KALLURI

Accountant

OFFERS PROFESSIONAL SERVICES

IN

* Accounting
* Book Keeping
* Payroll Taxes
* Income & Sales Tax

32 Valiant Road
East Brunswick
New Jersey 08816
(201) 390 - 9123

# సుందర కాండము — ఉపశ్రీ..

## సమాలోచన

వారందరూ హనుమంతుడు ఇంకా ఏం చెప్తాడా అని ఎదురు చూస్తున్నారు.

హనుమ: మన ప్రభువు ఆదేశానుసారం రామకార్యం సఫలం చేసుకు వచ్చాను. సీతాదేవిని చూసిన అనంతరం నా మనస్సు ఆమె యందు నిర్మలమయిన భక్తి భావంతో నిండిపోయింది.

ఇక రావణుని విషయానికి వస్తే వాడి తపశ్శక్తి అంతటిదీ ఇంతటిదీ కాదు. ఆ శక్తితో వాడు ముల్లోకాలనూ దహించగలడు, రక్షించనూ గలడు. అంతటి తపశ్శక్తి ఉన్నది కనకనే పరమ పతివ్రతా శిరోమణి అయిన సీతాదేవిని తన చేతులతో పట్టి తీసుకుపోయినా వాడు నశించ లేదు.

మరో విషయం: జానకీదేవి నిజంగా ఆగ్రహిస్తే ప్రళయాగ్ని జ్వాలలు ప్రభవిస్తాయి. ఆ అగ్ని ముందు ఈ రావణుని తపశ్శక్తి గడ్డిపరక కూడా కాదు.

మనం రామ లక్ష్మణులను వెంటబెట్టుకుని లంకా నగరానికి వెళ్ళి సీతాదేవిని దర్శించాలి.

లంకానగరం అంతనూ మండబెట్టిన నేను నా శక్తితో రాక్షససేనా నివహాన్ని నేలపట్టం చేసి రావణుని కడతేర్చి సీతాదేవిని తీసుకురాగలను. నేనే ఈ పని చేయగలిగితే మీవంటి మహాయోధులంతా కలిసి వస్తే ఆ పని మరింత అవలీలగా అయిపోతుంది.

నేనెందుకు చెయ్యలేదూ అంటే అలా చెయ్యమని మీరాజ్ఞాపించలేదు కనక, ఆ మాట చెప్పి వుంటే రాక్షస వంశాన్ని నాశనంచేసి వచ్చేవాడిని.

ఐంద్ర, రౌద్ర, వాయవ్య, బ్రహ్మాస్త్రాలు నన్నేమీ చేయలేవు అని మీరంతా ఎరుగుదురు.

మన నాయకుడు భల్లూకపతి జాంబవంతులవారు ముందుకు దూకితే ఎదురు నిలవగల యోధు డెవరు?

మన యువరాజు అంగదుడు మాత్రం తక్కువ వాడా! ఈ మైంద, ద్వివిదులను ఎదుర్కొనగల శక్తి దేవ దానవ గరుడ గంధర్వ యక్ష రాక్షస నాగజాతులలో ఎవరికీ లేదు.

మహాయోధులు పనసుడూ, నీలుడూ కదిలితే మందగిరి కూడా పిండి పిండి అయిపోతుంది.

పేరు పేరునా చెప్పనవసరం లేదు. ఇక్కడున్న వారందరూ గొప్పవారే.

లంకా నగరాన్ని బూడిదపాలు చేస్తూ రామ లక్ష్మణ సుగ్రీవులకు జయం జయం అని గర్జించాను, అన్నాడు.

అంగదుడు: మహాయోధులారా! సీతాదేవిని చూసి వచ్చాం. కాని తీసుకు రాలేదు అని చెప్పడం మనవంటి మహాయోధులకు తగిన పనికాదు. ఈ హనుమంతుడు లంక తగలబెట్టి, కొందరు రాక్షసులను సంహరించి వచ్చాడు. ఇప్పుడే వెళ్ళి మనం మిగిలినవారిని నేలకూల్చి సీతాదేవిని తీసుకు రావడం మంచిది. ఆవిడను రామలక్ష్మణుల ముందుంచి మన శక్తి సామర్థ్యాలను కార్య రూపంలో చూపిద్దాం.

జాంబవంతుడు: నాయనా! తొందరపడకు. మన మహారాజు సుగ్రీవుడు గాని, రామభద్రుడు గాని మనలను దేనికి పంపారు? జానకీదేవిని అన్వేషించి రమ్మన్నారు. అంతవరకే మనం చెయ్యాలి. ఇప్పుడు నువ్వు చెప్పినట్టు మనం సాహసించి సీతాదేవిని తీసుకుని కిష్కింధకు వెడితే ఆ రఘువంశవీరుడు మనలను ఏ విధంగా భావిస్తాడో తెలీదు. ఈ పని మనం చేయడం తమ వంశ ప్రతిష్ఠకు భంగం అనుకుంటాడేమో! ఆలోచించు.

ఈ మాట ఎందుకంటున్నానంటే సీతాదేవిని తానే తెచ్చుకుంటానని ప్రతిజ్ఞ చేశాడు. దానిని విస్మరించి నువ్వు చెప్పినట్లు చేశామో ఆయన మనస్సు వికలమవుతుంది. మన సాహసమూ, శ్రమా అన్నీ వ్యర్థమవుతాయి.

అందువల్ల ఇప్పుడు మనం వెళ్ళి మనం సాధించుకు వచ్చిన దంతా వారికి వివరించడమే మన కర్తవ్యం. అప్పు డాయన ఏం చేయమంటాడో అలా చేయడానికి మనం సిద్ధంగా ఉన్నాం.

జాంబవంతుని మాటలకు అంగద, హనుమంతులతోపాటు అందరూ సంతోషం ప్రకటించి హర్షధ్వానాలతో పైకెగిరారు.

మహేంద్రగిరి శిఖరం మీదికి లేచి గగనవీధికి ఎగిరారు. మత్తేభాలవలె, మహావీరులవలె ఆకాశాన్ని క్రమ్మివేశారు. సాగి సాగి నందనవన సదృశమయిన మధువనంలో ప్రవేశించారు.

## మధువనం

రంగు రంగుల పూలు నిండిన లతలు పెనవేసుకున్న మహావృక్షాలు ఫలభరితాలయి ఉన్నాయి. మనోహరమయిన ఆ వనంలో అడుగుపెట్టడానికి ఎవరికీ అవకాశం లేదు.

సుగ్రీవుని మేనమామ దధిముఖుడు ఆ వన సంరక్షకుడు. కంటికి రెప్పలా కాపాడుతూ, అప్రమత్తంగా వున్న అతని రక్షణలో వున్న ఆ వనంలో ప్రవేశిస్తూనే వానరయోధు లందరూ అంగదుని సమీపించి ఒక్కమారు ఈ వనంలో మధుపానం చేయాలని వుంది, అన్నారు.

అంగదుడు జాంబవంతాది వృద్ధయోధులతో సంప్రదించి యథేచ్ఛగా మధుపానం సాగించండి, అని అనుమతి ఇచ్చాడు. పట్టరాని సంతోషంతో వారందరూ స్వేచ్ఛగా మధుపానం చేస్తూ, ఆ మత్తులో కొందరు రాగాలు తీయడం మొదలుపెట్టారు. కొందరు ఎదుటి వారి పాదాల మీద పడుతున్నారు. నాట్యం చేసేవారు కొందరు. అనకుండా నవ్వేవారు కొందరు. నేలమీద పడిపోయినవారు కొందరు. అధిక ప్రసంగాలు సాగించేవారు ఇంకొందరు. ఒక చెట్టు మీది నుంచి మరొక చెట్టుమీదికి దూకుతున్నారు. చెట్టు చివరి కొమ్మనుండి నేలకు దూకి మళ్ళీ పైకెగురుతున్నారు.

ఒకడు పాడుతూంటే వానిని చూసి ఇంకొకడు పరిహసిస్తున్నాడు. నవ్వేవాని ఎదుట నిలబడి ఒకడు ఏడుస్తున్నాడు. అక్కడికి నలుగురు చేరి అరుస్తున్నారు.

మధుపాన మత్తులై మతులుపోయి తిరుగుతూ కొందరు చెట్లకొమ్మలు విరుస్తూంటే, కొందరు చెట్లనే కూలుస్తున్నారు.

దూరం నుంచి యిదంతా చూసిన దధిముఖుడు పరుగు పరుగున వచ్చి ఆవేశంతో కొందరిని మందలించి, కొందరిని దూషించి, కొందరి మీద చెయ్యి చేసుకున్నాడు.

మధుపాన మైకంలో వున్న ఆ వానరులు దధిముఖుని గట్టిగా పట్టుకుని గోళ్ళతో రక్కి, కాళ్ళతో తన్ని, పళ్ళతో కొరుకుతూ హింసిస్తూ ఉంటే చూసిన హనుమంతుడు:

ఓ యోధులారా! వీడి విషయం నేను చూస్తాను. మీరు వెళ్ళి మధుపానం చేయండి, అనగా విని అంగదుడు.

హనుమంతుడు ఏం చెప్పినా చెయ్యొచ్చు. అందునా ఇప్పుడు అద్భుతమయిన విజయాన్ని సాధించుకు వచ్చినవాని మాట, అది అకార్యమయినా చెయ్యవలసిందే, అని గర్జించాడు.

**OUR COMPLIMENTS**

**TO**

**B & A SECURITIES CORPORATION**

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement
Real Estate investments and maintaining highest
standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor
An American Express Company

AMERICAN EXPRESS

వానరు లందరూ అంగదునికి నమస్కరించి, ప్రశంసలు చేసి పరుగు పరుగున పోయి అందిన ఫలాలు తింటూ, మధుపానం చేస్తూ అడ్డువచ్చిన వనపాలకులను చితకబాదుతున్నారు. కొందరు దోసిళ్ళతో తాగుతున్నారు. మధుభాండాలు చంకలలో పెట్టుకుని దూరానికి పోతున్నారు కొందరు.

త్రాగి త్రాగి ఒకళ్ళ నొకళ్ళు పిడికిళ్ళతో పొడుచుకుంటున్నారు.

కొందరు చెట్ల మొదళ్ళలో నిలిచి వెర్రిచూపులు చూస్తున్నారు.

కొందరు నేలమీద రాలిన పండుటాకులపై పడి దొర్లుతున్నారు. తూలిపోతున్నవారు కొందరు. తూలే వారిని పడద్రోసేవారు కొందరు. ఒళ్ళు తెలియకుండా నేల మీద పడి నిద్రపోతున్నారు కొందరు. వారి ప్రక్కకు చేరి కూతలు కూస్తున్నారు కొందరు.

సింహగర్జనలు చేస్తున్నారు.

అట్టహాసాలతో అరచేతులెత్తి బాదుతున్నారు.

గాయంతి కేచిత్ ప్రణమంతి కేచిత్
నృత్యంతి కేచిత్ ప్రహసన్తి కేచిత్
పతంతి కేచిత్ విచరంతి కేచిత్
ప్లవంతి కేచిత్ ప్రలపంతి కేచిత్॥

వానరులచేత దెబ్బలు తిన్న వనపాలకులు పిక్కబలం చూపుతూ పరుగు పరుగున పోతూంటే, చూసిన దధిముఖుడు వారందరినీ వెనుకకు త్రిప్పి పొడుగాటి చెట్లు పెకి వానరయోధులను వారించడానికి రాబోగా హనుమదాదులు వారికి ఎదురు వచ్చారు.

మత్తులో వున్న యువరాజు అంగదుడు దధిముఖుని పట్టుకుని నేలమీదకు పడగొట్టి మోకాలి పోట్లు పొడిచాడు. ఆ దెబ్బలకు తట్టుకోలేక దధిముఖుడు మూర్ఛపోయాడు. కొంతసేపటికి తేరుకొని అనుచరు లందరినీ వెంటబెట్టుకొని పరుగు పరుగున సుగ్రీవుని వద్దకు పోయి చేతులు జోడించి:

ప్రభూ! మధువనంలో అంగద హనుమదాదు లందరూ మధుపానమత్తులై ఉన్నారు. ఇంత అకార్యానికీ కారణం అంగదుడు. వారు చేస్తున్న పనిని ఆపడానికి వెళ్ళిన మమ్మల్ని నానా హింసలూ పెట్టారు, అని పాదాల మీద పడ్డారు.

సుగ్రీవుడు వానిని రెండు చేతులతో లేవనెత్తి— భయపడకు, నీకు అభయం ఇస్తున్నాను. జరిగిన విషయం వివరంగా చెప్పు, అని నెమ్మదిగా అడిగాడు.

దధిముఖుడు: వానరేశ్వరా! మన్నించండి. మీ తండ్రి ఋక్షరజుడు కాని, మీ అన్నగారు వాలి గాని ఏనాడూ మధువనంలో కాలుపెట్టలేదు. నువ్వు కూడా ఎప్పుడూ ఆ వనానికి రాలేదు. అటువంటి వనంలో ప్రవేశించి కొమ్మలు విరిచి నేలకూల్చి మధుభాండాలన్నీ ఖాళీ చేశారు.

ఆ అక్రమాన్ని వారించడానికి మేము వెడితే నన్నూ, నా అనుచరులనూ మోకాళ్ళతో, పిడికిళ్ళతో పొడిచి హింసించారు. వానరలోక చక్రవర్తివి నీవుండగా నీకు తెలియకుండా వారే మాకు శిక్ష వేశారు, అని కన్నీరు విడుస్తూ నిలబడ్డాడు.

పక్కనే ఉన్న లక్ష్మణస్వామి వారేం మాట్లాడుతున్నారో తెలియక—వానరేశ్వరా! ఎందుకయ్యా ఆయన ఏడుస్తున్నాడు? ఏమిటి అంటున్నాడు? అని ప్రశ్నించాడు.

సుగ్రీవుడు: సౌమిత్రీ! దక్షిణ దిశగా వెళ్ళి వచ్చిన అంగదాది వానరయోధు లందరూ ప్రవేశించకూడని మధువనంలో అడుగుపెట్టి స్వేచ్ఛగా మధుపానం చేస్తూ విహరిస్తున్నారని చెబుతున్నాడు.

మధువనంలో యథేచ్ఛగా విహరిస్తున్నారూ అంటే వారు తాము వెళ్ళిన పనిని సాధించుకుని వచ్చారన్న మాట. నిస్సందేహంగా వారిలో ఎవరో ఒకరు సీతాదేవిని చూసి వచ్చారు. లేకపోతే అంతటి సాహసం చేయగల శక్తి వారెవరికీ లేదు.

నా ఊహ ప్రకారం వాయునందను డయిన హనుమంతుడే ఈ అద్భుత కార్యాన్ని సాధించి వుండాలి. వాడే వివేకవంతుడు, సాహస పరాక్రమ సంపన్నుడు. కార్యసాధనాపరమయిన ధీశక్తి మా హనుమంతుని కొక్కనికే వున్నది.

మరోమాట నీకు చెప్పాలి.

దక్షిణదిశగా వెళ్ళినవారికి నాయకుడు జాంబవంతుడు.

ఆ వానర బలానికి అధిపతి అంగదుడు.

దానికి అధిష్ఠాత మా హనుమంతుడు.

ఇంక చెప్పవలసిన దేమున్నది? వెళ్ళిన పనిని సాధించి తీరవలసినదే.

జాంబవాన్ యత్ర నేతాస్యాత్
అంగదశ్చ బలేశ్వరః
హనుమాంశ్చాప్యధిష్ఠాతా
న తస్య గతి రన్యథా॥

వానర యోధు లందరూ మధుపానానికి ఉపక్రమించారంటే వారు నేను చెప్పిన పని చేసి వచ్చారు. కాకపోతే చతుర్ముఖ ప్రజాపతి మాకు అనుగ్రహించిన మధువనంలో అడుగు పెట్టడానికి అంగదాది యోధులకు ఎన్ని గుండె లుండాలి? నిస్సందేహంగా వారు సీతాదేవిని చూసి వచ్చారు, అనడంతో ప్రక్కనే వున్న లక్ష్మణునితో పాటు రాముడు కూడా సంతోషించాడు.

అనంతరం సుగ్రీవుడు దధిముఖుని వయిపు తిరిగి:

వనపాలకులారా! కార్యసాధకులై తిరిగి వచ్చిన అంగదాదులు ఏ అకార్యం చేసినా పట్టించుకోకూడదు. సింహసదృశ పరాక్రమ సంపన్నులయిన హనుమదాదు లందరినీ మేము చూడగోరుతున్నామని—సీతాన్వేషణ విశేషాలు వినడానికి కుతూహలంగా వున్నామని చెప్పి, వారందరినీ నా ఆజ్ఞగా ఇక్కడకు పంపించు, అన్నాడు.

ఆ మాట విని దధిముఖుడు సుగ్రీవ, రామలక్ష్మణులకు నమస్కరించి తన అనుచరులతో మధువనం చేరాడు.

అప్పటికి మత్తు వదులుతూన్న వానర వీరులను సమీపించి, చేతులు జోడించి, అంగదుని సమీపించి:

యువరాజా! మా అపరాధం మన్నించండి. ఈ వనంమీద మీకూ అధికార ముంది. ఒకనాడు వాలి వానరేశ్వరుడు. అదేరీతిగా సుగ్రీవుడు. ఆ తరువాయి నువ్వు. అందువల్ల క్షమాభిక్ష కోరుతున్నాను.

ఇప్పుడు మేము సుగ్రీవునికి ఈ వార్త నివేదించగా ఆయన సంతోషంతో అందరినీ రమ్మన్నాడు. త్వరగా మిమ్మల్ని చూడగోరుతున్నాడు, అనగా అంగదుడు:

వానర వీరులారా! రామచంద్రునికి విషయం తెలిసి వుంటుంది. అందువల్ల మనం త్వరగా వెళ్ళాలి. మధుపాన మత్తులై హాయిగా నిద్రించే వానరవీరులను తీసుకుని సుగ్రీవ సన్నిధానానికి వెళ్ళాలి. పెద్దలు ఎలా చెపితే అలా నడుచుకుంటాను. నేను యువరాజునయినా కార్యసాధకులను ఆజ్ఞాపించడం ఉచితం కాదు, అన్నాడు.

ప్రభువయిన వాడెవడూ యింత వినయంగా మాట్లాడడం మే మెరగం. ప్రభుత్వ మదం వినయాన్ని దరిజేరనివ్వదు. అహంకారం దాని లక్షణం. ఇది నీ భావి శ్రేయస్సుకు మార్గం.

నీ మాటమీద మేమందరం సుగ్రీవ సన్నిధానానికి రావడానికి సిద్ధంగా ఉన్నాం, అన్నారు వారు.

అయితే పదపండి, అని అంగదుడు ఎగిరాడు.

ఒక్కమారుగా యంత్ర ఉత్క్షిప్తమయిన పర్వతాల వలె వానరయోధులు ఎగిరారు.

వాయు విచలితములయిన మేఘ సముదాయంలా గర్జిస్తూ వస్తూంటే సుగ్రీవుడు:

రామభద్రా! నువ్వు నిశ్చింతగా వుండు. మనవారు సీతను చూసే వస్తున్నారు. ఎలా అంటావా! నేను పెట్టిన గడువు దాటిన తరువాయి నా ఎదుట పడగల వానరుడు లేడు. గడువుదాటినా వస్తున్నారంటే పని చేసుకు వచ్చారన్న మాట. అలా కాకపోతే మా అంగదుడు నా ముందుకు రానే రాడు. పయిగా వారు మహోత్సాహంతో వున్నారని విన్నాం కదా! దాని అర్థం కార్యం సాధించారనే. అదీకాక మా తాత తండ్రులు ప్రాణప్రదంగా రక్షించుకుంటూ వస్తున్న మధువనం ధ్వంసం చేశారంటే ఎంత ఉత్సాహంతో వున్నారో యోచించు.

నిస్సందేహంగా సీత కనిపించి వుంటుంది.

హనుమంతుడే చూచి వుంటాడు.

మా హనుమ ధీశాలి, కార్యసాధకుడు.

హనూమతిహి సిద్ధిశ్చ
మతిశ్చ మతిసత్తమ—

జాంబవంతుడు నాయకుడు. అంగదుడు బలేశ్వరుడు. హనుమంతుడు సాధకుడు. అటువంటప్పుడు మరోలా జరగడానికి వీలులేదు. నువ్వు నిశ్చింతగా వుండు, అంటూండగా కిలకిల ధ్వానం చేరింది.

ఆ ఉత్సాహధ్వానం వింటూనే సుగ్రీవుని వాలం పెరిగింది.

మనసు సంతోషంతో పొంగింది.

వానరులందరూ రామదర్శన లాలసులై అంగదునీ హనుమంతునీ ముందుంచుకుని క్రిందికి దిగారు.

హనుమంతుడు చేతులు జోడించి, రామునిముందు నిలిచి:

చూచాను స్వామీ! సీతాదేవి క్షేమంగా వుంది, అన్నాడు.

సుగ్రీవునికి తన ఊహ నిజమయినందుకు ఆనందం కలిగింది.

లక్ష్మణుడు ఆదర నయనాలతో హనుమంతుని చూశాడు.

రామభద్రుడు సంతోషభరిత వదనంతో ఆనందంగా చూశాడు.

## చూడామణి

రామభద్రుడు: ఓ వానరవీరులారా! సీతాదేవి ఏ స్థితిలో వుంది? నాయందు ఆవిడ ఏ దృష్టితో వుంది? అంతా వివరంగా చెప్పండి.

అప్పుడు వానరులందరూ సర్వ వృత్తాంతం ఎరిగిన హనుమంతుని రాముని ముందుకు నడిపించారు.

హనుమంతుడు దక్షిణదిశగా తిరిగి మనసా సీతాదేవికి నమస్కరించి రాముని చూచి:

రామభద్రా! అమ్మవారిని అన్వేషించడానికి దక్షిణ సముద్రం నూరు యోజనాలు దాటి లంకలో అడుగు పెట్టాను. అక్కడ సీతాదేవిని దర్శించాను. ఆ పతివ్రతా శిరోమణి తన మనస్సు నీ మీదనే లగ్నంచేసి నీ కోసమే జీవిస్తున్నది. రావణుని ఉద్యానవనంలో రాక్షసీ జన మధ్యంలో వారి పరుషభాషణలతో హింసపడుతున్నది. వారే ఆమెకు రక్షకులుగా వున్నారు.

దీనురాలై, ఏకవేణితో, భూమిమీదనే శయనిస్తూ, మంచుదెబ్బ తిన్న పద్మంలా వుంది.

క్రూర రావణుని హింసలు పడలేక ప్రాణత్యాగానికి సన్నద్ధమవుతూండగా నేను వారించి ఓదార్చడానికి ప్రాతిపదికగా ఇక్ష్వాకు వంశ కీర్తనం ఆరంభించాను.

అప్పుడు నన్ను విశ్వసించి నాతో మాట్లాడింది. నేను విషయమంతా వివరించాను.

నీ మైత్రి మాట విని సంతోషించింది.

అప్పుడు చెప్పిందావిడ. చిత్రకూట పర్వత సమీపంలో మీరు వుంటూండగా కాకాసురుడు వచ్చి సాగించిన అకార్యం. అంతేకాదు గోదావరీ తీరంలో ఆ ఇల్లాలి తిలకం జారినప్పుడు మణిశిలతో ఆ తిలకాన్ని దిద్ది తీర్చిన వృత్తాంతం కూడా గుర్తుచేసింది.

ఇదిగో ఆనవాలుగా ఈ చూడామణి మీ చేతికిమ్మని చెప్పింది.

రామభద్రా! లంకా నగరంలో ఆవిడ మరొక్క మాసం కంటె జీవించదు, అని చెప్పింది.

అంటూ హనుమంతుడు చూడామణిని రామచంద్రునికి అందించాడు.

రామభద్రుడు దానిని అందుకుంటూనే గుండెమీద పెట్టుకుని కన్నీరు విడుస్తూ సుగ్రీవుని వయిపు తిరిగి:

వానరేశ్వరా! లేగదూడ కోసం దాని తల్లి ఎంత బాధపడుతూ దిక్కులు చూస్తూ తిరుగుతుందో ఈ చూడామణిని చూడగానే నా మనస్సు అంత బాధపడుతున్నది.

మా వివాహవేళ విదేహాధీశుడయిన జనకుడు ఈ చూడామణిని ఆమెకు శిరోభూషణంగా ఇచ్చాడు. ఈ చూడామణి సంగతి మీ రెవరూ ఎరుగరు.

ఇది పవిత్ర జలసంభూతి. దీనిని అమరేంద్రుడు కానుకగా పంపించాడు. దీని దర్శనంతో మా తండ్రి దశరథుడు, మా మామగారు జనక మహారాజు నా కనుల ఎదుట కనిపిస్తున్నారు.

ఇది ఆవిడ శిరోభూషణంగా వుండ తగ్గది, అని కొంతసేపు కన్నీట పెట్టుకుని హనుమంతునివైపు తిరిగి:

వాయునందనా! దప్పికతో బాధపడేవాడికి అమృత మధురమయిన స్వాదుజలాలు అందినట్లు నా వేదనకు నీ వాక్కులు ఉపశమనం కలిగిస్తున్నాయి. జానకి లేని జీవితం ఒక్క క్షణం కూడా భరించ లేను. నా యిల్లాలు చెప్పిన మాటలు వివరంగా చెప్పు. నన్ను సాధ్యమయినంత త్వరలో ఆమె దగ్గరకు తీసుకువెళ్ళు. ఆ క్రూర రాక్షస జనమధ్యంలో ఆమె ఎంతటి బాధలు పడుతున్నదో?

మేఘాలు వెనుకబడిన శరచ్చంద్రుని వలె ఆమె వుండి ఉంటుంది. దీర్ఘరోగి అయినవానికి చక్కని ఔషధంలా నీమాటలు నాకు వినిపిస్తున్నాయి. ప్రియభాషిణి అయిన నా ఇల్లాలు చెప్పిన మాటలు వివరంగా నాకు వినిపించు, అన్నాడు.

హనుమ: రామభద్రా! చిత్రకూటం మీద మీ రిద్దరూ గోదావరీ తీరాన వాహ్యాళి సాగించి విశ్రాంతి తీసుకొనే వేళ ఒక కాకి వచ్చి జానకీదేవిని తన ముక్కుతో పొడిచి బాధిస్తూ ఉంటే నీకు మెలకువ వచ్చి లేచి ఒక దర్భను చేతబట్టి దానినే బ్రహ్మాస్త్రంగా అభిమంత్రించి విడిచావట—

బ్రహ్మాస్త్రమై తరుముతూ వుంటే ఆ వాయసం ముల్లోకాలూ తిరిగిందట. ఎవరూ దానికి అభయమివ్వలేక పోయారట. తిరిగి తిరిగి వచ్చి అది నీ పాదాలమీద పడి శరణువేడగా దానిని కరుణించి అమోఘమయిన బ్రహ్మాస్త్రానికి లక్ష్యంగా దాని కుడికన్ను అర్పణ చేయించి విడిచిపెట్టావట.

కాకి మీదనే బ్రహ్మాస్త్రం ప్రయోగించిన రామభద్రుడు నన్ను ఇంతగా హింసిస్తున్న ఈ రావణునీ, రాక్షసగణాన్నీ ఎందుకు ఉపేక్షిస్తున్నాడు? అని అడుగుతూ ఇంకా ఏమన్నదంటే—

ఇంతవరకూ నేను చేసుకున్న పాపకర్మల ఫలం అనుభవించటం పూర్తికాలేదు కాబోలు. లేకపోతే వారు యింత ఉదాసీనంగా వుండేవారు కారు, అని కన్నీరు విడుస్తూంటే, నేను ఓదారుస్తూ—

అమ్మా! రామభద్రుడు నువ్వు తనకు దూరమయావనే బాధతో ఏ పనీ చెయ్యలేక పోతున్నాడు. అన్న

గారి బాధను చూసి లక్ష్మణస్వామి కూడా దేనికీ సాహసించలేక పోతున్నాడు.

ఈనాటి వరకూ నువ్వెక్కడున్నావో, ఏ దశలో వున్నావో తెలియదు కదా! ఇంక నువ్వు విచారించకు. నేను వెళ్ళడమే ఆలస్యం. వా రుభయులూ వాయువేగ మనోవేగాలతో వచ్చి లంకను బూడిదచేసి ఈ రావణునీ, వాని బంధుమిత్రకోటినీ యమపురికి పంపి హాయిగా నిన్ను తీసుకుని అయోధ్యకు వెడతారు. నాకేదయినా ఆనవాలు యిస్తే ఆయనకు చూపించి కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తాను, అని అడిగాను.

అప్పు డావిడ ఒక్కమారు నలువంకలా సావధానంగా చూసి కేశబంధంలో వున్న ఈ చూడామణి యిచ్చి నాకు శలవిస్తూ :

హనుమా! సింహసదృశ పరాక్రమ సంపన్నులయిన రామలక్ష్మణులనూ, మీ వానరేశ్వరుడయిన సుగ్రీవునీ మరీ మరీ అడిగానని చెప్పు.

మహావీరులయిన రామలక్ష్మణులను దర్శించి వారి సన్నిధానంలో ఉండగలగడం నీ అదృష్టం.

యద్ద్రక్ష్యసి మహాబాహుం
రామం కమలలోచనం
లక్ష్మణం చ మహాబాహుం
దేవరం మే యశస్వినం॥

అని నన్ను అభినందించింది.

అప్పుడు నేను:

తల్లీ! నా వీపు మీద కూర్చో, ఈ క్షణంలో వారి దగ్గర దింపుతాను, అన్నాను.

అప్పు డావిడ:

హనుమా! ఈ మనస్సు నా స్వాధీనంలో వుండగా పర పురుష స్పర్శ సహించను. అలనాడు కాలం ఎదురుతిరగడంవల్ల, ఆ రాక్షసుడు నన్ను ముట్టగలిగాడు. ఇక రాముడు నన్నీ దుఃఖసాగరంనుండి ఎలా ఉద్ధరించాలో అదంతా ఆయనతో నువ్వు ఆలోచించు. ఈ రాక్షస పీడ చూశావు గదా! అంతా ఆయనకు చెప్పు. నీకు శుభమగు గాక! అని క్షణం ఆగి:

పోనీ ఈ రోజు ఇక్కడెక్కడయినా విశ్రాంతి తీసుకుని వెళ్ళరాదా! నువ్వు వెళ్ళి మళ్ళీ తిరిగి వచ్చే వరకూ నేను వుంటానో వుండనో! నా దుఃఖాలకు అంతు కనబడడం లేదు. మీ వానర భల్లూకసేనలు ఈ అనంత విశాల సాగరాన్ని ఎలా దాటగలవయ్యా!

దాశరథులకు మాత్రం యిది సాధ్యమా!

వాయుదేవుడు, గరుత్మంతుడు, నువ్వూ తప్ప మరెవరూ ఈ సముద్రం దాటలేరు కదా!

మరి ఈ అసాధ్యాన్ని నువ్వు ఎలా సాధిస్తావో చూడాలి. అందుకు నువ్వే సమర్థుడవు. రాముడు స్వయంగా వచ్చి రాక్షస సంహారంచేసి నన్ను తీసుకెళ్ళడం ఆయనకు యశస్కరం.

ఈ రాక్షసుడు రాముడికి భయపడినందువల్లనే కపటమార్గాన నన్ను అపహరించాడు. రాముడు తన పరాక్రమం ప్రదర్శించాలి. అదంతా నువ్వు చెప్పాలి, అని అంది.

అప్పుడు నేను:

అమ్మా! వానరేశ్వరుడు సుగ్రీవుడు కృతనిశ్చయుడై వున్నా డీ విషయంలో.

వానర భల్లూక పతు లందరూ ఆయన కనుసన్నలలో నడుస్తారు. వారు సంకల్పించారంటే సాధించి తీరతారు. వారికి అవరోధం లేదు. వాయు మార్గాన భూప్రదక్షిణం చేయగల యోధులు వారందరూ.

కిష్కింధలో ఉన్న మావారు నాకంటే ఎన్నోరెట్లు బలపరాక్రమాలు కలవారు. కొందరు నాతో సమానులు. నాకంటే తక్కువవా రెవరూ అక్కడ లేరు.

పెద్దపెద్దవారిని ఇటువంటి పనికి దూతగా నియోగించరు. మా వానర భల్లూక యూథపతులు తమ సేనలతో మిడతల దండులా వచ్చిపడతారు లంకలో.

రాజసింహాలయిన రామలక్ష్మణు లిద్దరూ నా భుజాలమీద కూర్చుని యిక్కడకు వస్తారు.

అవక్ర పరాక్రమ సంపన్నుడూ, నిఖిల శాత్రవ చమూ సమూహ సంహార సమర్థుడూ అయిన రామభద్రుడు ధనుర్ధారియై లంకానగర ప్రధాన ద్వారం వద్ద నిలబడి నారి మ్రోగించడం నువ్వు త్వరలో వింటావు. వాడి గోళ్ళూ, శూలాల వంటి దంతాలూ ఆయుధాలుగా మా వానర భల్లూక వీరులు మత్తగజ సన్నిభులై కుపిత సింహాలవలె, ఆకలిగొన్న పెద్ద పులులవలె విజృంభించి రాక్షస సంహారం సాగిస్తున్న వార్త నీకు వినిపిస్తుంది.

ప్రళయకాల వార్షుకాభ్రాలవలె, మేరు మందర గిరీంద్రాలవలె మా వీరులు ఈ లంకా నగరపు సరిహద్దులలోని పర్వత శిఖరాలపై విహరిస్తూ సాగించే సింహనాదాలు త్వరలోనే నీ చెవిని బడతాయి.

రామభద్రుడు శత్రుసంహారంచేసి, అరణ్యవాసం ముగించి, నీతో కలిసి అయోధ్యానగరం చేరుతాడు. ఆరోజు ఎంతో దూరంలేదు, అని ఆవిడను ఓదార్చాను.

ఆవిడ సంతోషచిత్తంతో నాకు శలవిచ్చింది, అని చెప్పగా రామభద్రుని వదనం వికసించింది.

అరిఘ్నం సింహ సంకాశం
క్షిప్రం ద్రక్ష్యసి రాఘవం
లక్ష్మణం చ ధనుష్పాణిం
లంకా ద్వార ముపస్థితం॥

స్వస్తి

శ్రీ ఉషశ్రీ విరచితము రాజ్యాలక్ష్మి ఫౌండేషన్ తరఫున శ్రీ పి.వి. రమణయ్య రాజా గారు ప్రచురించిన "సుందర కాండము" నేటితో సమాప్తము. సుమారు 18 నెలలు ప్రచురింపబడిన ఈ కాండము పాఠకులకు ఉత్సాహం కలిగించిందని అనుకొంటున్నాము. కి.వ.



యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృత మస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం
మారుతిం నమత రాక్షసాంతకం॥

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

Correspondence invited :



1. For a highly qualified brahmin gentleman, 32 yrs, 5'6" tall, working in the US; From well educated brahmin girls. Wrt to ad.blw., Code MPKMS.

2. For a well quailified brahmin gentleman, 27 yrs, 5'8" tall, working in vizag, India; From well educated US immigrant/citizen brahmin girls. Call Dr. Swarna at (714)625-5810.

3. For a well educated brahmin gentleman,28 yrs, 5'10"tall, Employed; from educated US Immgr/citizen brahmin girls. Write to address below. Code MMANY.

4. For a highly qualified brahmin gentleman, 26 yrs, 5'6" tall,US resident; From well educated brahmin girls(US/Canada/India).Wrt.Adr.Blw.(MMKNC)

5. For a brahmin gentleman, 25 yrs, 5'9" tall, MD(US) doing residency,US citizen; from educated brahmin girls. Write to address below. Code MSGTN.

6. For a highly qualified(PhD) brahmin gentleman, 30 yrs, 6'tall, Working in US; From US res/citizen well educated brahmin girls. Wrt.Adr.Blw. MSKXX.

7. For a highly qualified(PhD) brahmin gentleman, 30 yrs, 6'tall, Working in US; From US res/citizen well educated brahmin girls. Wrt.Adr.Blw. MSBXX.

8. For a well educated brahmin gentleman,24 yrs 5'9"tall, Working in US; From US resident/citizen brahmin girls. Write to address below. Code MRMNY

9. For a Andhra Vysya gentleman, 26 yrs, 5'11" tall, working in India; From attractive US im/ctzn girls. Please call Mr. Chetty at (301)667-1316.

10. For a well educated viswa brahmin gentleman, 26 yrs, 5'9" tall, US citizen,well employed in US; From well educated girls (US/India). MVGNJ.

11. For a brahmin girl, 26 years,5'1" tall;BS(EE) Employed,US citizen; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FKAIL)

12. For a brahmin girl, 21 yrs, 5'1" tall;medical student, US citizen; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FSGTN)

13. For a well educated brahmin girl, 21 years, 5'4" tall; US citizen; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(.RVNC)

14. For a telugu vydeeki brahmin girl, Double MA in Journalism & Linguistics. Fair & good looking, 30 years,5'3" tall, only child. From telugu brahmin professional men under 35 years old. Contact the girl's uncle at (201)767-6225.

15. For a well educated beautiful brahmin girl, 28 years,5'1"tall;Graduate Student;From well qualified professional brahmin gentlemen(US immgrnt/Citizen) Write to the address below. (FXPNJ).

16. For a highly educated brahmin girl, 30 years, 5'1" tall; US immgrnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FLBNY)

17. For a well educated brahmin girl, 34 years, 5'2" tall; US immgrnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FUXNJ)

18. For a highly educated brahmin girl, 23 years, 5'8" tall; UK residnt; From well qualified brahmin gentlemen in US.Write to the address below.(FSKsk)

19. For a educated brahmin girl,24 years,5'5"tall Graduate Student in India. From US immigrnt/citizen brahmin gentlemen. Pl Call Mr.Kasturi (516)935-0227

20. Brother looking for professional, handsome boys for good looking well educated 24 and 21 year immigrant Reddy girls, good complexion, computer analyst jobs. Contact (203)658-2373.

21. For a telugu vydeeki brahmin girl, harithasa gotram, 23 years old, finishing MBBS in July'88, with traditional values, very fair and attractive. From telugu brahmin professional men under 30 years old. Contact the girl's uncle at (201)767-6225.

TFAS MATRIMONIALS is a community service offered by TFAS. TFAS, its executive committee, its Board of Trustees, its editorial committee and its members aare not responsible for any consequences that may arise out of this service. Write to us for the Advertisement Details.

ADDRESS FOR CORRESPONDENCE: TFAS-MS, P.O. Box 775, Basking Ridge, NJ 07920.

Responses should include the the code, Telephone Number and complete address. Photo is optional.

22. For a Telugu Niyogi girl of 25 years, 5'6" tall, finised MBBS in 1986 and presently working in Hyderabad from brahmin professionals. (FGRNJ)

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

# కవిత కాని కవిత — 'ఇందిర' SUFFERN, NY

"అగ్గిపుల్లా
కుక్కపిల్లా
సబ్బుబిళ్ళా
కాదేదీ
కవితకనర్హం"
అని అన్నారొక
గొప్ప కవిగారు.

అట్లకాడా
అప్పడాల కర్రా
పళ్ళ బుట్టా
ఉల్లిపాయల తట్టా
కత్తిపీటా
చీపురు కట్టా
గోడ దగ్గరో చేటా
చెత్తకో డబ్బా
చాలా వున్నాయి
నా చుట్టూ
కావలసినన్ని
కవితా వస్తువులు.

అంతో
ఇంతో
ఇన్స్పిరేషన్ కూడా
ఉన్నట్టే
అనిపిస్తోంది.

అయితే
ఇంకేం
వంటా గింటా
కట్టిపెట్టి
కలం
కాగితం
తెచ్చుకుంటే
మొదలు పెట్టొచ్చు
వచన కవితా
వ్యాసంగం
అనుకుంటున్నాను
కానీ......
ఇంతలో -
బాక్ యార్డ్‌లో
హౌస్ మెజ్జొంటి గారి
లాన్ మోవర్ మోత
మా నైబర్ హుడ్
సమ్మర్ యాక్షన్ డ్రామాకి
ప్రైలూడ్ గా
ప్రారంభమయింది.

పక్కింటాయన
క్రిందటేడు
పిడుగు పడి
పుచ్చిపోతున్న
వీపింగ్ విల్లో
చెట్టుకొమ్మల మీద
చెయిన్ సా తో
చావు బాజా
కొట్టేస్తున్నాడు.
ట్రైనింగ్ వీల్స్
తీసేసిన
సైకిలు మీద
చిట్టి చెల్లెలు
ముందు షోగ్గా
సర్కస్ ఫీట్స్
చేయబోయిన
సెడ్రిక్
సైడ్‌వాక్ మీద
పడ్డట్టున్నాడు
అమ్మో! అంటూ
ఆరున్నొక్క రాగం
అందుకున్నాడు.

తోకలు మాత్రమే
తక్కువైన
థామస్ మార్కులిద్దరూ
సెయింట్ బెర్నార్డ్ కి
షాంపూ చేయించే
వంకతో
మొదలుపెట్టిన
వాటర్ హోస్ ఫైట్లో
వెజిటబుల్ గార్డెనంతా
తొక్కేసారంటూ
గొంతు చించుకుంటూ
శాపనార్థాలు పెడుతోంది
మిసెస్ లిండా బిబోవిచ్.

క్రింద ఫామిలీ రూమ్‌లో
మా పిల్ల రాక్షసులిద్దరూ
క్రేజీ ఎడ్డీలో
క్రొత్తగా కొన్న
సి డి ప్లేయర్
టెస్టు చేస్తున్న
'యు టు' కు
పోటీగా
"వ్యమ్ టూ"
అంటున్నట్టుగా
మా పెట్ పేరకీటు
షీఫ్రెండ్
లెమన్ను కూడా
అందుకున్నాయి
హై పిచ్‌లో
ఓ డ్యూయెట్.

బార్బడోస్
బీచ్‌లో
తెచ్చుకున్న
టాన్ చాలదని
ఇంతసేపూ
లాన్‌లో
బేకవుతున్న
బార్బరా
చెమటలు
చిటులు పడే
థ్రిల్లింగ్ స్టోరీతో
చైస్ మీద
నుండి
చెంగున ఎగిరి
గంతేసి
చెరొకీ చీఫ్‌ని
వార్ జోన్‌లో
టాంకర్ లా
నడుపుకొస్తున్న
బాయ్‌ఫ్రెండుకు
ఎదురెళ్ళింది.

వీధి చివరి
విటేకర్ వాళ్ళ
పూల్ పార్టీలో
వాటర్ పోలో
గేము తాలూకు
విన్నింగ్ పార్టీ
విజయ
కంఠారావాలు
విస్పష్టంగానే
వినిపిస్తున్నాయి.

కథ లేని
క్రైమ్ పిక్చర్‌లో
క్లైమాక్స్
సీను లాగా
ఉద్రిక్తమవుతున్న
పిచ్చమనసుల్నే
పిలవగానే
పరుగెట్టుకొచ్చారు
ఫైర్ డిపార్ట్‌మెంట్
వాళ్ళు
సైరన్ల సాయంతో
బెట్సీ వాళ్ళ
డాబర్‌మాన్ పిన్చర్
వెంట తరుమగా
చెట్టెక్కిన
సయామీస్ క్యాట్‌ని
రెస్క్యూ
చేయడానికి
ఇంకెక్కడి
ఇన్స్పిరేషన్
కలము కాగితాలు
పెట్రొమాక్స్ లైట్లు
కన్నా
పవర్‌ఫుల్
ఫ్లాష్‌లైట్స్ సి
వెతికినా సరే
ఇంత పిసరు
ఆనవాలైనా
దొరకనీయకుండా
పరారై పోయింది
ఏ సైబీరియాకో

కవితావస్తువులకేమో
కొదవలేదని, నా
కిచెన్ కంట్రోలు
కలలోనైనా
ఊహించని
కల్లోల
వాతావరణంలో
కవితావేశపు
కలంపులతో
రాస్తే
"కవిత్వం కాని
కవిత్వం కాక
మరేమవుతుంది?

—

ఉపలుకారణం

ఉపకథ కంతకూ
ముఖ్యమైన మూల కారణం
ఆరుద్ర గారి "సినీవాలి"లో
శ్రీశ్రీ గారి డైలాగ్
"కవిత్వం మీద కవిత్వాలు
కూడా కవిత్వమే.


**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§

is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

*DAMA VENKAIAH

## ESTATE TAXES

### GRANTOR RETAINED INCOME TRUSTS (GRIT) -contd-

This trust lets the grantor enjoy its income, then after a set period the principal goes to the heirs with a big tax saving. A typical case is briefed below.

A 50-year-Old businessman recently faced a problem: He owned the office building where he ran his business from. It was worth about a million dollars and was appreciating steadily. If its value increased by just 8 percent a year, it would be worth more than $3 million within 15 years. A financial planner had warned him that at his death the estate tax could come to about half the building's value. So to pay the tax, his children would probably have to sell it-probably at a distress price.

"Can't I leave my property to my children instead of the Internal Revenue Service?" the man asked during an estate planning-meeting. He was asked if he'd be willing to give the building away to his children. "Gladly," the businessman replied-but not while he needed it for his business. He could give away only $100,000 worth a year to each child without paying a gift tax. At that rate, he couldn't make much of a dent in the estate tax.

But there was another way to give the building away and still make sure he had it to use for his business. He could set up a trust that would allow him to keep the income for a designated period-10 years, 15 years, or whatever period he chose. After that, his children would get the building. If he still were running the businness in it, he would rent it from them.

This type of trust is known as a GRIT, for grantor-retained income trust. It seemed ideally suited to the situation. "Essentially it's a reverse Clifford trust," "With a Clifford trust, you give away the income for a period of years and get back the principal at the end of that time. With a GRIT, you keep the income for a set period and give away the principal at the end."

The tax effect of keeping the income is to split the property into two parts for gift tax purposes. The grantor (the one who sets up the trust) keeps the right to receive the income from the property for a set period. The longer the grantor reserves the income for himself, the smaller the value of the remainder interest that he's giving away.

The value of the remainder interest comes straight from the government's tables. If the grantor held on to the income for 10 years, for example, then the remainder interest would be reduced to 38.6 percent; after 20 years, the remainder interest would be just 14.9 percent. Future, those are percentages of the property's present value. Further appreciation wouldn't be taxed in the grantor's estate.

The value of the remainder interest transferred to a GRIT is taxable as a gift. Since there's a single tax on gifts and estates, the remainder interest and other taxable gifts the grantor made during his lifetime would be taxed as part of his estate. And because remainders aren't eligible for the annual gift tax exemption, the entire remainder is considered a taxable gift. So the smaller the remainder interest, the more effective a GRIT is in reducing estate tax.

In the businessman's case a GRIT proved to be the solution. Perhaps it will for you, too, when you learn more details.

NOTE: In the above a discussion is made to focus key estate planning concepts. Those interested in using such concepts should consult their estate planning professionals.

---

IF AN ASSET WORTH 3 MILLION WERE LEFT IN YOUR ESTATE, TAXES COULD BE AS MUCH AS 1.65 million. WITH GRIT, TAXES WOULD COME TO $850,000.

---

*Tax, Insurance, & Pension Consultant

తెలుగు కళాసమితి న్యూజెర్సీ 1988 విభవ ఉగాది మినీ కథల పోటీలో రు. 300 బహుమతి పొందిన కథ




ఆ రోజు కృష్ణమూర్తి ఆఫీసుకు పోలేదు. ఏమిటో అతనికి ఈ మధ్య దేనిమీదా మనస్సు నిలవడం లేదు. ఇటూ, అటూ తిరుగుతున్నాడు. దొడ్లోకి వెళ్లేడు. అతను ఈ మధ్యనే పాతిన అరటి మొక్క వేపు చూసేడు. అది చాలా చిన్న మొక్క. దాన్ని తెచ్చేటప్పుడే దుంప సగం తెగి పోయింది. బ్రతుకుతే బ్రతుకుతుంది, పోతే పోతుంది అనుకుంటూనే దాన్ని పాతేడు. అది చాలా రోజులు కొన ఊపిరితో అట్లాగే వుండేది.

దాన్ని ఎవరూ సరిగా చూడడం లేదు. రోజూ దానికి ఎవరూ నీళ్ల పోయరు. అది చిన్న మొక్క అనే చిన్నచూపు అందరికీ. అంచేత దానికిమాని పెద్ద మొక్కలకు పోస్తారు. ఇది ఒక్కటే దూరంగా వేరుగా వుండడం మరొక కారణం. అనుకోడమేకాని తనూ నీళ్ల పోయడం లేదు. కాని ఒక పని మాత్రం చేస్తున్నాడు. ప్రొద్దుటేదాని మొదట్లో ముఖం కడుక్కుంటాడు. తను మొదట్లో పోసిన ఆ నీళ్లకే అది చాలా సంతోషిస్తుంది. తనంటే దానికెంత ప్రేమ. కాని అది చెప్పలేదు. తన దగ్గర దాని స్పందనలు కనిపెట్టగల ఏ రికార్డరూ లేదు. కాని అది తనతో మాట్లాడితే ఎల్లా వుంటుంది? నీవు నాకు చాలా సహాయం చేశావు. నా మనుగడకి నీవే కారణం అంటుంది. అప్పుడు తాను ఏం చెయ్యాలి? ఏమిటో ఇది వరకు మొక్కలు మాట్లాడేవి అంటారు. ఇప్పుడు మాట్లాడడం లేదు కాని ఆ లేత ఆకుని ఏదో చెయ్యాలనిపిస్తోంది. ఆ! అదే ముద్దు పెట్టుకోవాలనిపిస్తోంది. ముద్దు పెట్టుకుంటే ఏం చేస్తుంది? ఆ చిన్న మొక్క ఏమీ చేయదు. ఏమీ అనదు. ఊరుకుంటుంది. బాధ పడుతుందా? ఏమో తెలియదు.

అతను లేచాడు. లోపలి కెళ్లి ఒక బ్లేడు తెచ్చేడు. దాన్ని ఈనెలుగా కొయ్యాలి. లేకపోతే ఇంట్లో వాళ్ల బ్రతకనీయరు. వెంటనే కోసేస్తారు. అనుకుంటూ దగ్గరికి వెళ్లేడు. దాన్ని చూస్తే జాలి వేస్తోంది. కొయ్యాలా! వద్దా? కోస్తే ఏం జరుగుతుంది? దానికి ఉపకారమా? అపకారమా? ఏదైనా బాధ కలుగుతుందేమో. అతను కొంచెం వంగేడు. అది నవ్వుతూ తనవేపే చూస్తోంది. దాన్ని ఒకసారి తడిమేడు. ఎంత మెత్తగా వుంది? ఎంత ముద్దుగా వుంది. ఇటు అటూ చూసేడు. ఎవరూ లేరు. దాన్ని ఒకసారి ముద్దు పెట్టుకున్నాడు. అది ఇష్టంగా తలాడించినట్టు కదిలింది. అడుగున వున్న చిన్న బొరుగు కన్పించింది. బ్లేడుతో కోసి అవతల పారేశాడు. అది అందంగా తయారైంది. అమ్మయ్య! చీదర వదిలింది అన్నట్టు తన వైపు తృప్తిగా చూసింది.

*　　*　　*

ఎవరో తలుపు కొట్టిన చప్పుడు. ఇప్పుడే రావాలా! విసుక్కుంటూ వెళ్లి తలుపు తీసేడు.

'నువ్వా! అన్నాడు, చింపిరి జుట్టు, ఎత్తుపళ్లు, బాన కడుపు. సమయానికి కొచ్చిందిరా బాబూ అనుకున్నాడు.

ఏంటండీ బాబు ఇంత ఆలస్యం. తలుపు బేగే తియ్యరేంటి? ఏం చేస్తున్నారేమిటి లోపల? అనడిగింది.

ఏం చెయ్యడం లేదు అన్నాడు ముక్తసరిగా, అవును తనేం చేస్తున్నాడు. ముద్దు పెట్టుకున్నాడు. ఆకుని ముద్దు పెట్టుకొన్నాడు. ఎవరైనా చూస్తే ఏమౌతుంది? ఆ మొక్క ఎవరితోనూ చెప్పదు. కాని ఎవరైనా చూస్తే తనని పిచ్చివాడంటారు. సున్నితమైన ఆ ఆకుని ముద్దు పెట్టుకుంటే ఏం తప్పు? అదే మనుష్యుల్ని ముద్దు పెట్టుకుంటే ఎంత గొడవ, పెళ్లయితే ఎన్ని ఆంక్షలు, అవకపోతే ఎన్ని హద్దులు? ముద్దుకి ఇంత చచ్చిపోతారు జనం ఎందుకో? అందులో ఏముంటుంది? అది ఎంత ఖరీదు! ఎన్నో వేలు పోసి కొనుక్కుంటున్నారు! ఎందుకో అనుకున్నాడు.

*　　*　　*

కృష్ణమూర్తి మరల దొడ్లోకి వచ్చేడు. చిరుగాలి వీస్తోంది. ఆకు సన్నగా, నాజూగ్గా కదుల్తోంది. ఏం! సంశయిస్తున్నావు? అన్నట్టు తనకేసి చూస్తోంది? ఎందుకు? ముద్దిమ్మనా? ఒకసారి అలవాటైందిగా?. లేకపోతే ఇది వరకటి అనుభూతి తలచుకుంటోందా? ఏమైతేనేం, తనను పిలుస్తోంది! అతను ముందుకు వంగేడు.

ఊ! అని వెనక్కి తిరిగింది పని మనిషి. వెధవ దోమలు అనుకుంటూ దోమల్ని కొట్టుకుంటూ వెనక్కి చూసింది అక్కడే. ఏల్చుని ఎందాకటి నుండి ఏటి చేస్తున్నారు? దానికి ఆకులు లేవు. పువ్వులు లేవు అప్తమానం ఏమీ లేని దానికేసి చూస్తే ఏమొస్తుంది! ఏం లేదు. నీవు నీ పని చూసుకో అన్నాడతను.

ఇట్లాగే అనుకుంటుంటారు. నీవు కావు అన్నట్టు ఆకు నవ్వింది. అవును. ఎవరేం అనుకుంటే తనకేం. ఒకసారి ముద్దు పెట్టుకుంటా! అనుకుంటూ అతను మెల్లిగా వంగేడు. పనిమనిషి అంట్లు తెస్తూ చూసింది. ఏంటి బాబూ ఆ మొక్క వదిలేట్టు లేరు. ఈ యేల అక్కడే పడుకుండేట్లున్నారు మీ వరస చూస్తే అంది.

'నీ పనయితే వెళ్ల' అన్నాడు విసుగ్గా కృష్ణమూర్తి. అయినా ఎంతసేపు చూస్తారు. దిష్టి తగులిద్ది' అంటూ వెళ్లిపోయింది పని మనిషి.

*　　*　　*

తలుపు వేసి లోపలికొచ్చేడు కృష్ణమూర్తి. బీరువా తెరిచాడు. అందులో నుండి ఒక అందమైన కవరు తీసేడు. అది నీలంగా, అందంగా వుంది. అది చాలా విలువైన కవరు. ఆ కవరు తెరిచేడు. దొడ్లోకి వచ్చి ఆకు మీద పెట్టి చదవడం ప్రారంభించేడు. ఎంత అందమైన అక్షరాలు, ముత్యాల కోవలా వున్నాయి ఆ అక్షరాలు. ఎన్నిమధుర భావనలు? ఎన్ని విలువైన ఊహలు. అంత విలువైన ఉత్తరాన్ని అతను చదవడం ప్రారంభించేడు.

డియర్!

నీ ప్రేమ నిజమైనదని తెలిసి నా శరీరం కన్నా, నా మనస్సే నిన్ను ఎక్కువగా కోరుతోంది. నిన్న రాత్రి నీవు ఇచ్చిన ముద్దు రాత్రి అంతా నన్ను కలవర పెట్టింది. దొంగచాటుగా నీవు పెట్టిన ముద్దు ఎంత తీయగా వుంది. అసలు నన్నడుగుతే ప్రపంచంలో అన్నిటికన్నా గొప్పది ప్రియుడు పెట్టిన దొంగ ముద్దు. అప్పుడు ఏం జరిగిందంటే ఊహా నేను చెప్పను.'

అతనా లేఖ రెండుసార్లు చదివేడు. ఎంత బాగా వ్రాసింది. చక్కెర పందిరిలో తేనె వాన కురిసినట్లుంది. అది నవరసాల గని. ఆసందార్ణవములో అనుభూతుల అలలు. ఇదే పూర్వకాలం అయితే అక్షర లక్షలు ఇచ్చేవారు అనుకుంటూ వీధి వేపు చూసేడు. ఈ రోజు తప్పక ఉత్తరం రావాలి. కాని ఇంకా రాలేదు. క్రొత్త నవల్స్ తిరగేస్తోందేమో వ్రాయడానికి. అతనిలో ఉద్వేగం హెచ్చింది. ఆకును మెల్లిగా స్పృశించేడు. దాని ప్రక్కన ఎండిన ఆకు కన్పించింది. చీ ఈ ఆకు ఎందుకు ఎండిపోతుందిలా? దానిలా నవ నవలాడుతూ ఇది కూడా వుండకూడదా? వుండటానికి వీల్లేదు. అన్నట్టు చూసింది లేత ఆకు. ఎంత స్వార్థం. ఎండినా ఇల్లా ఓ ప్రక్కగా వుంటే నీ సొమ్మేం పోయింది? అన్నట్టు చూసింది ఎండుటాకు. కాదు! దాన్ని కోసెయ్యి! అది వుంటే నా శోభ పోతుంది. అందుచేత ఆకు

'వద్దు' నన్నిలా వుండనీ' అన్నట్టు బేలగా చూసింది ఎండుటాకు.

*　*　*

తపెం వెయ్యాలి ఇప్పుడు అనుకుంటుండగా పోస్టు అన్న కేక విని హడావిడిగా వాకిట్లోకి పరిగెట్టేడు. కవరు లోపలికి విసిరి వెళ్లిపోయాడు పోస్టుమాన్.

తనకి ఆప్యాయమైన, విలువైన ఉత్తరాన్ని అల్లా విసిరి వేయడమేమిటి? కోపం వచ్చింది కృష్ణమూర్తికి. ఉత్తరం వచ్చిన ఆనందంలో కోపం పోయింది. ఏం వ్రాసిందో! ఎన్నాళ్లకి వ్రాసింది? ఎల్లా వుందో ఏమిటో! గుండె గబగబ కొట్టుకోసాగింది. ఆతృతతో కవరు చించేడు. అన్ని అక్షరాలూ అలుక్కు పోయినట్టున్నాయి. తనకు కావలసినదేదీ కన్పించలేదు. మెరిసే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. మనస్సు చిక్కబట్టుకుని మెల్లిగా చదివేడు.

మిస్టర్!

నీవు ప్రేమతో పంపిన డబ్బు అందింది. చాలా థాంక్స్. కాని స్త్రీ కోరుకునేది డబ్బు, ఐశ్వర్యం కాదు. అతని గుండెల్లో స్థానం. నాకు డబ్బెందుకు? అందుచే నీవిచ్చిన డబ్బంతా నాకు ఉద్యోగమిచ్చిన వాళ్లకి ఇచ్చేశాను! మరి నీకివ్వలేనేమో! ఇక్కడ నాకు పని ఒత్తిడి ఎక్కువగా వుంది. అందుచే ఉత్తరాలు ఇక వ్రాయవద్దని కోరుతున్నాను.

ఇట్లు
యామిని

ఆ ముద్దుకీ ఈ ముద్దుకీ తేడా ఏమిటి? అనుకుంటూ ఇప్పటికీ ఆలోచిస్తుంటాడు కృష్ణమూర్తి.

---

"ఇది ఎంత అన్యాయమో చూశావా? ప్రతి స్త్రీ తన వయస్సులో కనీసం పది సంవత్సరాలైనా తగ్గించి చెప్తూంటుంది ఎప్పుడూ."

"ఇందులో అన్యాయం ఏముందీ? ఆ తగ్గించిన పది సంవత్సరాలను తన పక్కింటి పిన్నిగారి వయసులో వెంటనే కలిపి చెబుతుందిలే!"

---

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను




## చౌరస్తాయిజం

అక్షరారణ్యాలలో కవులు జంతువులుగా మారటం దారుణం
పాలీ కొసన మార్మిక గుహలను వేలాడదీసి
ఆదిమ అనిశ్చితాలకు ఊహ పోయటం నేరం
జేబు చిరిగితే గుండె జారుతుందన్న భ్రాంతితో
సమకాలీనత్వాన్ని తాత్వీకరించటం ఘోరం
దేహాన్ని సందేహానికి అంకితం చేసిన
ప్రతివాడూ తత్వవేత్త కాదు
వయసు నిండా అనుభవాన్ని తాగిన
ప్రతి మనిషీ తత్వవేత్త కాదు
నాలుగు సరాసరి రస్తాలను పెనవేసి ముడివేసి జడవేసి
మనిషిని చౌరస్తాలో శిలువ వేసేవాడు ఆధునిక మాంత్రికుడు
ప్రతీకలను పేర్చి పేర్చి వాడు ప్రతీకగా మారిపోతాడు
పోలికలను పోల్చిపోల్చి
తనను తానే పరాయివాడితో పోల్చుకుంటాడు

— త్రిపురనేని శ్రీనివాస్


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202

By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Sto~es, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

REALTOR MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment propert
o Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including*
*Discrimination, Real Estate, Wills, Estates*
*Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS.

K.V.RAO.

1. Kaldi, an Arab goatherd, was puzzled by the queer antics of his herd - like staying awake all night after eating the leaves and berries of the wild coffee plant. Kaldi, an Ethopian, is said to have sampled such in about AD 850, and found the exhilarating effect and told the world so.
2. Once grown along the Southern Arabian peninsula (and finest, in Yemen), presently it is grown in many countries. The drink became popular in Muslim world by 1200s, introduced into USA in 1660, in Brazil in 1700s.
3. Many countries - between tropics of Capricorn and Cancer - notably Java, Sumatra, Central and South America, Equitorial Africa, Arabia, Hawaii etc The plant grows best at 2000 to 6000 ft height in warm dry climate.
4. Brazil, Colombia and Ivory Coast in that order.
5. The plant has glossy green leaves with white flowers, red hard cherry-like fruits (when ripe), containing 1 or 2 green seeds.
6. Temperature and rainfall !
7. There are 2 species of coffee plants; The Arabica species are cultivated mostly in Latin America. while Robusta species in Africa. Most countries have both varieties. Both can be affected by fungus diseases, but Robusta species appears to be more resistant for infestations.
8. The ripened fruits of the coffee plants are processed either by wet or dry process, to get rid of the unnecessary coverings around the seed. Both methods have their advantages and disadvantages.
9. It can grow upto 20', but usually it is pruned to 12'. It is a shrub. By modern methods of agriculture, one can get 2-3 tons of coffee per h.a.
10. Regular (brewing), instant (freeze-dried), and decaffienated types.
11. In many countries, coffee seeds are mixed with some other seeds, before pulvirisation to give that 'extra' taste. Chicory is added in India, many parts of Southern USA;Belgium, Germany, Netherlands etc. Barley seeds, sometimes soya beans are added in some countries.
12. By brewing large containers of coffee and evaporating the water from the brew, and then freezing the same, brings the instant (freeze-dried)coffee. Decaffeination is done by removing the caffeine by the action of acids or alkalies or chlorinated solvent like dichloroethylene.
13. The size of the coffee crystal, exposure to air after roasting, and the temparature at which it is preserved - are all factors
14. No ! Many people sleep after taking coffee. No doubt, its caffeine content can temporarily stimulate a person, later tolerance develops like alcohol.
15. According to Guinness, the world's heaviest coffee drinkers are people of Sweden. (not Italians, who drink very strong coffee).
16. The most expensive coffee is Jamaican High Blue Mountain Supreme coffee.
17. Rio de Janeiro, former capital of Brazil.
18. It is an organisation, like OPEC, trying to control world production and price of coffee by all countries involved in production.
19. Coffee is not addicting in the true sense of the word. Nobody dies for want of caffeine. Taken excessively or without milk, coffee does affect the heart to some extent (like extra beats), but not heart attack.
20. Yes. It grows both types of coffee; mostly in Southern India and is consumed, chicory added. Pure coffee also is available in some places.

---

## *ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH.*

*K.V. RAO*

*Q: At McDonald's, you can order McNuggets in boxes of 6,9 or 20. By ordering two boxes of 6, you can get 12. But you cannot order 13, since no combination of 6,9 and 20 will make 13. What is the greatest number of McNuggets you cannot order?*

*A: This is slightly tricky question. If you patiently think, you are sure, you cannot order 1 or 2 or 3 or 4 or 5 or 7 etc. untli you reach the figure 43. After that 44 to 49 can be ordered as:*
*44 = (4 x 6) + 20; 45 = (3 x 9) + (3 X 6); 46 = (2 x 20) + 6; 47 = (3 x 9) + 20; 48 = (8 x 6) ;49 = 9 + (2 x 20).*
*After this to any number required, you can add a 6 or 9 or even 20, and get it right! Therefore, 43 is the maximum number that cannot be ordered!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!*

---

## *QUESTION OF THE MONTH*

*August 1988.*

*Q: Only 4 countries so far participated in All of the modern day summer Olympics. Which Four?*
*(Answer in the next month's issue)*

# శోభ సిల్కు చీరెలు

# SHOBHA SILK SAREES

పేరెన్నికగన్న, నాణ్యమైన
కాంచీపురపు సిల్కు చీరెలు కాంచీపురపు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మావద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS

143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్కు హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

Live the good life.

**THE EQUITABLE**

Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854
**(201) 981-1399**


## THE TELUGU FINE ARTS SOCIETY, Inc.

**( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )**
**77 Hillcrest Avenue, Morristown, NJ 07960**

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

### MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST ______ FIRST

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ____________ MEMBER'S ____________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE____________ SIGNATURE____________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O RAMAKRISHNA CHALIKONDA, 3 DARBY ROAD SOMERSET, NJ 08873, (201) 873-2420.

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

Change in Address:
Name:______________________
Address:______________________
City, State, Zip:______________________

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**